వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 9, డిసెంబర్ 2023 | 16 పేజీలు


# ఎన్నికల నిర్వహణను విజయవంతంగా నిర్వహించడం సంతోషకరం




16లో...

## కలెక్టర్ సిక్తా పట్నాయక్

ప్రభాతవార్త-సుబేదారి:

హనుమకొండ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలను అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. హనుమకొండ అంబేద్కర్ భవన్‌లో ఇటీవల నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర

# పోలీస్ శాఖపై స్పెషల్... ఫోకస్




వివరాలు 2 లో..

- పోలీస్ బాస్‌ల మార్పు
- డీసీపీలు, ఏసీపీ, ఇన్‌స్పెక్టర్ ప్రక్షాళనకు కసరత్తు
- కొత్త ప్రభుత్వం రాకతో సిబ్బందిలో ఆశలు
- పాత సిబ్బందిలో టెన్షన్
- ప్రాధాన్యం దక్కించుకునేందుకు ప్రయత్నాలు



ప్రభాతవార్త-బాలసముద్రం:

రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువు దీరడంతో వివిధ శాఖల ప్రక్షాళన, అధికారుల మార్పు జరగనుందని అన్ని ప్రభుత్వ శాఖల్లో జోరుగా చర్చ జరుగుతోంది. దీంతో గత పాలకుల చేతిలో అణచివేతకు గురైన ఉద్యోగుల్లో కొత్త ఆశలు చిగురు స్తున్నాయి. ఏళ్ల తరబడి అప్రాధాన్యత పోస్టింగుల్లో కొనసాగిన సిబ్బందికి ఇప్పుడు ఛాన్స్ వస్తుందని నమ్మకం ఏర్పడింది. అయితే మొదట పోలీస్ శాఖపైనే ప్రభుత్వం దృష్టి సారించే అవకాశం ఉన్నట్లు విశ్వస నీయంగా తెలుస్తోంది. రాష్ట్రంలో ప్రజా రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉన్న నేపథ్యంలో మొదట గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్ పరిధిలో కమిషనరేట్లను ప్రక్షాళన చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.

### మితిమీరిన రాజకీయ జోక్యం...

కొంతకాలంగా పోలీస్ డిపార్టుమెంట్‌లో మితిమీరిన రాజకీయ జోక్యం ఉందంటే అతిశయోక్తి కాదు. పోలీస్ ఉన్నతాధికారులు మొదలుకొని డీసీపీలు, అడిషనల్ డీసీపీలే, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్‌లు, చివరకు సబ్ ఇన్‌స్పెక్టర్ల వరకు స్థానిక ప్రజా ప్రతినిధులు నచ్చిన, మెచ్చిన అధికారులకే పోస్టింగ్‌లు ఇచ్చారనే ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జరిగిన పోలీసుల బదిలే అందుకు నిదర్శనం. ఎన్నికల కోడ్ నేపథ్యంలో చేసిన బదీలిలు కాకుండా స్థానిక రాజకీయ నాయకులు మళ్లీ గెలవడానికి తన అనుచరులకు పోస్టింగ్‌లు ఇప్పించుకోవడానికి జరిగిన బదిలీలుగా విమర్శలు వెల్లువెత్తాయి. కొన్నిచోట్ల స్థానిక నేతకు నచ్చని ఇన్‌స్పెక్టర్, ఏసీపీలకు పోస్టింగ్ ఇచ్చిన సీపీలపై స్థానిక నేతలు ఊగిపోయారు. ప్రభుత్వ పెద్దలపై ఒత్తిడి తెచ్చి మరీ వారి అనుచరులకు పోస్టింగ్‌లు ఇప్పించుకున్నారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఇదే పరిస్థితి నెలకొనడంతో పోలీసుల బదిలీలపై ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీపం ఉండగానే ఇళ్లు చక్కబెట్టుకోవాలన్న చందంగా కొంతమంది ఇన్‌స్పెక్టర్‌లు, ఏసీపీలు, డీసీపీలు, అప్పటి ప్రభుత్వ పెద్దలకు విధేయులుగా ఉంటూ, కాసుల కురిపించే ప్రాంతాల్లో పోస్టింగ్‌లు పొంది రూ.కోట్లలో సంపాదించారనే విమర్శలూ ఉన్నాయి. ప్రస్తుతం కొత్త ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అణిచివేతకు గురై..లూప్‌లైన్ పోస్టింగుల్లో కొనసాగిన సిబ్బందిలో కొత్త ఆశలు చిగురించాయి. కొత్త ప్రభుత్వం..సిబ్బంది పనితీరును. ప్రతిభను గుర్తిస్తుందని, గత పాలకుల నిర్లక్ష్యానికి గురైనా వారికి మంచి పోస్టింగ్‌లు ఇచ్చి సముచిత స్థానం కల్పిస్తుందని నమ్ముతున్నారు.

# కల్లాల్లో కన్నీళ్ళు



2 లో..

- -మిచౌంగ్ మిగిల్చిన విషాదం!
- -తడిసిన వరి, పత్తి, మిరప పంటలు

పరకాల- ప్రభాతవార్త:

పరకాల నియోజకవర్గ పరిధిలోని మీచౌంగ్ అప్పపీడనం అపార విషాదాన్ని మిగిల్చింది. కర్షకులు కల్లాల్లో కన్నీళ్లు పెడు తున్నారు. కోతకు గురి అయి వరి ధాన్యం కల్లాల్లో తడిసి పోయింది. ఇంకా కోతకు గురికాని వరి పంట నేల వాలింది పత్తి చేనులు వర్షానికి, తడిసి ముద్ద బారి పోయాయి. గత మూడు రోజు లుగా మసురు కుంటున్న మంచు తెరలకు వరితో పాటు పత్తి, మిరప తోటలు రైతంగానికి అపార నష్టాన్ని






# బొకేలు వద్దు.. పెన్నులు... పుస్తకాలే ముద్దు

16లో..

- మంత్రి ధనసరి అనసూర్య సీతక్క



ఏటూరునాగారం రూరల్,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర మంత్రి, ములుగు ఎమ్మెల్యే ధనసరి అనసూర్య (సీతక్క)ను కలవడానికి వచ్చే కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తనను కలవడానికి వచ్చేటప్పుడు పూలబొకేలు, శాలువాలు తీసుకురావద్దని, పెన్నులు, పుస్తకాలు మాత్రమే తీసుకురావాలని ఆమె తన అభిమానులను, శ్రేయోభిలాషులను కోరారు. తన కోసం వచ్చేవారు ఎటువంటి ఇబ్బందులకు గురి కావద్దని, తానే గ్రామస్థాయి నుండి కలుసుకుంటానని, ప్రత్యేకించి నన్ను కలవడానికి సమయం కేటాయించవద్దని, తమ అమూల్యమైన పనులను వదులుకోవద్దని ఆమె కోరారు. నా గెలుపుకు సహకరించిన ప్రతివారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# ఉచిత బసు ప్రయాణాన్నిమహిళలందరు.... వినియోగించుకోండి



ప్రభాతవార్త- బాలసముద్రం

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణాన్ని రేపటి నుండి రాష్ట్రంలోని మహిళలందరు ఎక్కిడి నుంచి ఎక్కడికైనా తెలంగాణ స్టేట్ వరకు వెళ్లవచ్చని ఈ ప్రయాణం ఆర్డినరీ సిటీ సబర్బాన్ ఎక్స్‌ప్రెస్ బస్సుల వరకు ఎక్కవచ్చని రీజనల్ మేనేజర్ జే.శ్రీలత తెలియజేశారు.

16లో..

# బంధాల సంధ్య కోసం, అప్పయ్య మెరుగైన వైద్యం

**-వైద్యుల అహర్నిశలు కృషితోనే అమ్మాయి ఆరోగ్యం బాగయ్యే**
**-ఎంతో మంది ఏజెన్సీ ప్రజల కోసం కొనేండ్లుగా పాటుపడే**
**-ఇతర అధికారులు కూడా చేయూతను ఇస్తే బాగుండు**
**-సరైన రోడ్డు లేక వాగు దాటిన అంబులెన్స్ సిబ్బంది**

మేడారం, ప్రభాతవార్త :

అటవీ గ్రామంలో ఉండి అనారోగ్యానికి గురైన పేద కుటుంబానికి చెందిన ఆ అమ్మాయి ఆగబోయిన సంధ్యకు మెరుగైన వైద్యం లభించింది. బంధాల గ్రామంలోని ఈ అమ్మాయి ఉన్నత చదువుల కోసం 10వ తరగతి వరకు విద్యనభ్యసించింది. ఉన్నట్టుండి అనారోగ్యం దాపురించి మంచం పట్టింది. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండల కేంద్రానికి 50 కిలోమీటర్ల దూరంలో విసిరిపారేసినట్లు బంధాల గ్రామం ఉంటుంది. ఏతైన గుట్టలు, దట్టమైన అడవులు ఉంటాయి. శతాబ్దాల కాలంగా సరైన రోడ్డు లేదు. కాలి నడకన లేక ఎడ్ల బండ్లలో వెళ్తుంటారు. రెండేండ్ల కాలంగా ట్రాక్టర్లను వస్తుంటారు. దట్టమైన అడవి నుండి వాగు దాటి కొడిశెలకు చేరుతారు. ప్రధాన రోడ్డు నుండి



పస్రకు వస్తారు. పౌష్టికాహారం లోపించి సంధ్య పూర్తిగా ఆరోగ్యం క్షీణించి మంచం పట్టింది. ఈ విషయం కొడిశెల వైద్యులు తెలుసుకుని బంధాలను సందర్శించారు. అమ్మాయిని తీసుకుని వరంగల్ ఎంజీఎంలో చేర్పించారు.

**-కొడిశెల వైద్యుల .. కృషి అయ్యప్ప సహాయం**

కొడిశెల ఆసుపత్రి వైద్యులు కృషి మరువలేనిది వరంగల్ ఎంజీఎంలో మెరుగైన వైద్యం చేస్తేనే బతికి బయట పడుతుంది. కావాల్సిన ఆర్థిక సహాయాన్ని జిల్లా వైద్యాధికారి అలెం అప్పయ్య సహాయం చేశారు. మెరుగైన వైద్యం అందించారు. ఈ క్రమంలో ఆగబోయిన సంధ్య మెరుగు పడింది. ఎంతటిసహాయం సమాజంలో ఎవరైనా ప్రస్తుత సమయంలో చేస్తారా, ఎంత దొరికిన కొంత లాభం అనే విధంగా సమాజంలో ఉన్నారు. కొడిశెల వైద్యులు నిరంతరం కృషితో చేసిన సహాయం ఫలించింది. రెండేండ్ల కాలంగా సంధ్య బడి మానేసి అనారోగ్యానికి గురై ఇంటి వద్దనే చావుబతుకుల మధ్యలో పోరాడుతుంది. ఇలాంటి సమయంలో ఆగబోయిన సంధ్యకు చేయూతనిచ్చి ప్రాణాలు కాపాడారు.

**-ఆసుపత్రుల్లో వైద్యం మెరుగు పరచాలి**

ఏజెన్సీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన కొడిశెల, తాడ్వాయి, కాటాపురం, మేడారం, కన్నాయిగూడెం, మంగపేట, పస్ర ఏరియాలలో నడుస్తున్న ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్యం అందించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. అటవీ గ్రామాల్లో నివసిస్తున్న గిరిజనులు కానీ, గిరిజనేతరులు కానీ, గర్భిణీ స్త్రీలకు పురిటి నొప్పులు వస్తే ప్రసూతి కోసం వెళ్ళాలంటే సరైన రోడ్లు లేక అవస్థలు పడుతున్నారు. అంబులెన్స్ లో తరలించే సమయంలో ఆరోగ్యకేంద్రానికి వస్తే మెరుగైన వైద్యం అందక ములుగు ఆసుపత్రికి వెళ్ళాల్సి వస్తుంది. స్థానికంగా ఉన్నటువంటి పీహెచ్‌సీలలో మెరుగైన వైద్యం సమకూర్చితే జిల్లా కేంద్రానికి వెళ్ళలేక పోవడం స్థానికంగానే వైద్యం అందుతుంది. జిల్లా కలెక్టర్ కానీ, జిల్లా వైద్యాధికారులు స్పందించి స్థానిక ఆసుపత్రులను మెరుగు పరచాలని కోరుతున్నారు.



# అంగన్వాడీ టాయిలెట్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**

ఖమ్మం,డిసెంబర్ 08, ప్రభాతవార్త :

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద మంజూరైన అంగన్వాడీ టాయిలెట్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మండల పరిషత్ అభివృదద్ధి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పనుల పురోగతిపూ కలెక్టర్ సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడులూ జిల్లాలో 114 అంగన్వాడీ కేంద్రాల్లో టాయిలెట్ల నిర్మాణానికి రూ. 46 లక్షల 42 వేల 710లు మెటీరియల్ కాంపోనెంట్ క్రింద అడ్వాన్స్ గా విడుదల చేసినట్లు తెలిపారు. డిసెంబర్ 15 లోగా పనుల పూర్తికి ఎంపీడీఓ లు చర్యలు చేపట్టాలన్నారు. ప్రతీ టాయిలెట్ లో రన్నింగ్ వాటర్,వెంటిలేషన్, లైటన ఏర్పాటు ఉండాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్ కనెక్షన్ లేనిచోట వెంటనే కనెక్షన్ ఏర్పాటు



చేయాలన్నారు. ప్రహారీ గోడ నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. అంగన్వాడీ లకు భవనాలు లేనిచోట దగ్గర్లోని పాఠశాలల్లో అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటుచేసేలా చూడాలన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన పనులకు సంబందించి విడుదల అయిన మొత్తం డ్రా చేసి, సంబంధిత ఏజెన్సీలకు చెల్లించి, మిగులు పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి అంగన్వాడీ చిల్డ్రన్ ఫ్రెండ్లీ గా ఉండాలని, ప్రజలు తమ పిల్లలను అంగన్వాడీ లకు పంపే విధంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, జెడ్పి సిఇఓ వి.వి. అప్పారావు, డిఆర్డీవో విద్యాచందన, డిడబ్ల్యూఓ సుమ, మిషన్ భగీరథ ఇఇ పుష్పాలత, అదనపు డి ఆర్డీవో శిరీష, అధికారులు పాల్గొన్నారు.

# గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఐటిడిఏ పీవో

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండలం ఉప్పుసాక గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను శుక్రవారం ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్ ఐఏఎస్ ఆకస్మికంగా సంద ర్శన చేశారు. ఈ సందర్శనలో భాగంగా కొత్తగా ఆశ్రమ పాఠశాలో అమలు చేస్తున్న వేదిక్ మథ్స్ తరగతులను పరిశీలించారు. విద్యార్థులు వేద గణితం నేర్చుకుంటున్న విధానాలను విద్యా ర్థులతో సంభాషించి సంతృప్తి చెందారు. ఈ సందర్భంగా ఆ పాఠశాలలోని ఇద్దరు గణిత ఉపాధ్యాయులు తరగతి గదులలో బోధన కార్య క్రమంలో కాకుండా వేరే స్టాఫ్ రూంలో ఉంటాన్ని గమనించి ఆ ఇద్దరు ఉపాధ్యాయులను తీవ్రంగా మందలించారు. ఉపాధ్యాయులందరూ టైమ్ టేబుల్ ప్రకారం తమకు కేటాయించిన తరగ తులలో బోధన చేయకుండా వేరే పనులలో ఉన్న చో తీవ్రమైన విషయంగా భావించి తగు చర్యలు తీసుకోబడునని తెలియజేశారు. ప్రధానోపా ధ్యాయులు ఏ.కృష్ణను పాఠశాలను చక్కగా నిర్వ హించి విద్యార్థులందరూ 10వ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ (టీడబ్ల్యూ) పి.మనెమ్మ పాల్గొన్నారు.



# కల్లాల్లో కన్నీళ్ళు!

మొదటి పేజీ తరువాయి :



ఆక్రోశిస్తున్నారు. ఇప్పటికి పరకాల ప్రాంతంలోని పలు చోట్ల వరి ధాన్యం మొలకెత్తిందని, దూది మంచు వర్షానికి తడిసి రంగు మారిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఏ విధంగా ఆదుకోనున్నదని నిరీక్షిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న మిచౌంగ్ అల్పపీడన నష్టానికి ప్రభుత్వం ఏ విధంగా ఆదుకుంటుందోనని పలువురు చర్చించుకుంటున్నారు.

## దివ్యాంగులకు రాష్ట్రస్థాయి అవార్డుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 8 – ప్రభాతవార్త:

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రాష్ట్రీయ దివ్యాంగుల సాధికారత రాష్ట్రస్థాయి అవార్డుల కోసం ధరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా సంక్షేమాధికారిణి వేల్పుల విజేత ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులైన వారు ఉత్తమ ఉద్యోగి, ఉత్తమ స్వయం ఉద్యోగి, ఉత్తమ వ్యక్తిగత సామాజిక కార్యకర్త ఉత్తమ క్రీడాకారుడు, ఉత్తమ సంస్థ ఉత్తమ యజమాని, ఉత్తమ శాఖ, ఉత్తమ దివ్యాంగ సాంస్కృతిక కార్యక్రమం విభాగాల్లో అవార్డుల కోసం పురుషులు, స్త్రీలు వేరువేరుగా ఉంటాయని, అర్హులైన వారు ఈ నెల 10వ తేదీలోగా ధరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

## స్కాలర్షిప్‌కు దరఖాస్తుల ఆహ్వానం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 8 – ప్రభాతవార్త:

సౌదీ అరేబియాలోని కింగ్ అబుల్ అజీజ్ యూనివర్సిటీ 2024 విద్యా సంవత్సరానికి గాను మైనార్టీ విద్యార్థులకు పూర్తి నిధులతో స్కాలర్షిప్ ఇవ్వనుంది. ఈ మేరకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి సంజీవరావు ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ విభాగాల్లో మాస్టర్, పీహెచ్, డిగ్రీ ప్రోగ్రాం కోర్సులు కొనసాగించడానికి ఈ స్కాలర్షిప్‌లు విద్యార్థులకు ఉపయోగపడతాయని, ఈ నెల 28వ తేదీన ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని కోరారు.

# పోలీస్ శాఖపై స్పెషల్ ఫోకస్

మొదటి పేజీ తరువాయి :

**ఉన్నతాధికారుల మార్పు..?**

పోలీస్ శాఖపై దృష్టి సారించిన ప్రభుత్వం ముందుగా ట్రై కమిషనరేట్ సీపీలను,ఇతర ఉన్నతా ధికారులను మార్చి కొత్తవారిని నియ మించే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఇప్పటికే డీసీపీ అంజనీ కుమార్‌ను సస్పెండ్ చేసిన ఎన్నికల కమిషన్ కొత్త డీజీపీగా రవి గుప్తాకు అవకాశం కల్పిం చింది. అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన వెంటనే అప్పటి వరకు హైదరాబాద్ సీపీగా ఉన్న సీవీ ఆనంద్‌ను ఎన్నికల కమిషన్ బదిలీ చేసింది.ఆయన స్థానంలో సీనియర్ ఐపీఎస్ అధికారి శాండిల్యను సిటీ సీపీగా నియమించింది. ఎన్నికల నిర్వహణలో తనదైన ముద్ర వేసుకున్న సీపీ..తన పనితీరుతో అందరి దృష్టిని ఆక ర్షించారు.అయితే కొత్తగా కొలువుదీరిన ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న పోలీస్ ఉన్నతా ధికరులను కొనసాగిస్తుందా..?లేక కొత్తవారిని నియ మిస్తుందా..? అనేది కొద్దిరోజుల్లో తేల నుంది. ఇప్పటికే కొంతమంది సిబ్బంది పోస్టింగ్‌ల కోసం ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు డిపార్టు మెంట్‌లో చర్చ జరగుతోంది.

## భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక

కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 8 – ప్రభాతవార్త:

జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటేశ్వరచారీ (స్కౌట్స్ జిల్లా చీఫ్ కమీషనర్) సమక్షంలో ఈ నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ... విద్యార్థులు స్కౌట్ అండ్ గైడ్ శిక్షణలు పొంది మంచి క్రమశిక్షణను అలివేలు మంగతాయారు, డిస్ట్రిక్ట్ అదనపు కో ఆర్డినేటర్లు సతీష్‌కుమార్, జిల్లా వివిధ ప్రాంతాల నుంచి స్కౌట్ మాస్టర్లు గైడ్ కెప్టెన్లు, వివిధ ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్‌లు యూసఫ్, అబ్రహాం, బండి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్ కారణంగా మిషన్ హాస్పిటల్లో చెలరేగిన మంటలు

ప్రభాతవార్త-సుబేదారి:
హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి వైద్యాశాల(గవర్నమెంట్ మెటర్నటీ హాస్పిటల్) లోని స్టోర్ రూంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా శుక్రవారం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. స్టోర్ రూమ్‌లోని బ్లీచింగ్ పౌడర్, చీపుర్లు, ఇతర సామగ్రి దగ్ధమైంది. అగ్ని మాపక శాఖకు సమాచారం అందించగా ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి ఫైర్ ఇంజన్ చేరుకొని ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పేశారు. కాగా ఈ ఘటన పై వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు హనుమకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎల్ రమేష్ గవర్నమెంట్ మెటర్నటీ హాస్పిటల్లో ప్రమాదానికి గురైనా స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాదం కారణంగా ఎవరికి ఎలాంటి నష్టం జరగలేదు. ఘటనకు సంబంధించిన వివరాల నివేదికను జిల్లా కలెక్టర్‌కి అందజేయనున్నట్లు ఆర్డీవో తెలిపారు.





# సామాన్యుల భూములపై కబ్జా పంజా!

**-అనామకులపై బిఆర్ఎస్ దౌర్జన్యం**
**-ప్రజాదర్బార్‌లో మొరపెట్టుకున్న బాధితులు**

పరకాల- ప్రభాతవార్త:
పరకాల పురపాలక సంఘం పరిధిలోని కూరగాయల మార్కెట్ సమీపంలోని భూమిలో బిఆర్ఎస్ నాయకులు పంజా విసిరారు. అనామకులైన వారిపై దౌర్జన్యానికి పాల్పడిన భూకబ్జాకు పాల్పడ్డారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో బాధితులు తమ ఆక్రందనను వినిపించారు. పరకాల మండలంలోని నాగారం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు చిట్టిరెడ్డి వెంకటరెడ్డి, నరసింహారెడ్డిలకు చెందిన భూమి కూరగాయల మార్కెట్ ప్రాంతంలో ఉందని బాధితులు ప్రజాదర్బార్‌లో తెలిపారు. ఆ భూమిని అప్పటి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కౌన్సిలర్‌లు బెదిరించి సంతకాలు చేయించుకొని తమ భూమిని లాక్కున్నారు. వివరించారు. ఈ విషయమై పరకాల పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికి అధికార పార్టీ ఎమ్మెల్యే బలానికి జడిసి న్యాయం చేయలేదని బాధితులు వాపోవడం గమనార్హం. తమ ఫిర్యాదు చేసినప్పటికి పోలీస్ అధికారులు వివరించినట్లయితే తమ భూమికి సంబంధించిన వాస్తవాలు తేటతెల్లం అవుతాయని వారు వివరించడం గమనార్హం. అలాగే పరకాల-హుజురాబాద్ రహదారిలో రామాలయం చెంత ఉన్న భూమిని కూడా బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు బెదిరించి సంతకాలు చేయించుకొని కబ్జా చేసి తమకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూమిని తమకు చెందేలా న్యాయం చేయాలని వారు ప్రజా దర్బార్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రికి విన్నవించడం ఇక్కడ సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది.

# గోడపత్రిక విడుదల



ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 8 ప్రభాతవార్త :
జనవరి 8, 9వ తేదీలలో హన్మకొండ పింగిలి ప్రభుత్వ మహిళా కళాశాలలో నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సు రోల్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ ఇన్ ప్రమోటింగ్ విమెన్ ఎంటర్ప్రెనర్షిప్ ఇన్ ఇండియా గోడపత్రికను వైస్‌చాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావుతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి, డాక్టర్ జి.రజిత, డాక్టర్ భాస్కర్, డాక్టర్ శిరీష, డాక్టర్ జి.సుహాసిని, డాక్టర్ డి.రామ్‌కృష్ణారెడ్డి, తిరుపతి, సురేష్ పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి...
## మంత్రి పదవి ఇస్తే మా సమస్యలు పరిష్కారమవుతాయి: భూనిర్వాసితులు

మర్రిగూడ, డిసెంబర్ 8 ప్రభాతవార్త
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్‌లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని, భూనిర్వాసితుల సమస్యలు పరిష్కరించడంలో నాటి నుండి నేటి వరకు కూడా తమ వెన్నుదన్నుగా ఉంటున్నాడని నాంపల్లి మండలం లక్ష్మణాపురం ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన నిర్వాసితులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం గ్రామ సర్పంచ్ అంగిరేకుల పాండు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం తమ భూములు కోల్పోయినప్పటికీ ఇప్పటికీ పూర్తి స్థాయిలో సమస్యలు పరిష్కరించకపోవడం గమనార్హమన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో మునుగోడు ఎమ్మెల్యేగా రాజీనామా చేసిన రాజగోపాల్‌రెడ్డితోనే కొంత మేరకు సమస్యలు పరిష్కరించబడ్డాయన్నారు. అనంతరం పిఎసిఎస్ చైర్మన్ నర్సిరెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించకుండా గాలికొదిలేశారని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తమ సమస్యలు పరిష్కరించ బడతాయనే ఆశతో ఎదురు చూస్తున్నామని తెలి పారు. అందుకు మునుగోడు నియోజక వర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇచ్చి భూనిర్వాసితుల సమస్యలు పరిష్క రించడంలో రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు. రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదనే విధంగా ఈ ఎన్నికల్లో రైతులను గోస పెట్టిన కెసిఆర్ ప్రభుత్వం కూలిపోయిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితులు మల్లయ్య, వెంకటయ్య, శ్రీనివాస్‌గౌడ్, లింగయ్య, ఈశ్వర్‌రెడ్డి, వెంకటమ్మ, లక్ష్మమ్మ, సత్తమ్మ, పద్మమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## ఘనంగా సత్యనారాయణ వ్రతాలు



బచ్చన్నపేట, డిసెంబరు 8 ప్రభాతవార్త :
మండలకేంద్రంలోని శ్రీ శివభక్త మార్కండేయస్వామి ఆలయంలో శుక్రవారం ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు జరిగాయి. ఆలయ పూజారి గణపురం ఆనంద్ ఆధ్వర్యంలో జంటలు పాల్గొని సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. పూజారి ఆనంద్ సత్యనారాయణ వ్రత మహత్యంపై ఆరు కథలను భక్తులకు వివరించారు. వ్రతాలు నిర్వహించిన వారికి తగిన ప్రతిఫలం లభిస్తుందని తెలియచేశారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు గోలి బుచ్చిరాజుతోపాటు గ్రామంలోని పలువురు దంపతులు పాల్గొన్నారు.

## కేసీఆర్ కోలుకోవాలని దుర్గామాతకు పూజలు

బచ్చన్నపేట, డిసెంబరు 8 ప్రభాతవార్త :
మాజీ సీఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలని వేడుకుంటు శుక్రవారం మండలకేంద్రంలోని దుర్గమ్మ ఆలయంలో బీఆర్ఎస్ నాయకులు పూజలు చేశారు. మండల బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ పడిగెల కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ యువనేత కొత్తపల్లి శ్రీనివాస్‌లు కలిసి అమ్మవారికి కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. కేసీఆర్ ఆరోగ్యం త్వరగా కోలుకునేలా దీవించాలని వేడుకున్నట్లు తెలిపారు.

## గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మెను జయప్రదం చేయండి



మునగాల, డిసెంబర్ 8 ప్రభాతవార్త
ఆలిండియా గ్రామీణ డాక్‌సేవక్ యూనియన్, నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్‌సేవక్‌ల పిలుపు మేరకు ఈ నెల 12 నుండి గ్రామీణ తపాలా ఉద్యోగులు చేపట్టిన సమ్మెను జయప్రదం చేయాలని శుక్రవారం స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయ ఆవరణలో సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామీణ తపాలా ఉద్యోగుల సూర్యాపేట డివిజన్ కన్వీనర్ జి. నాగరాజు మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులకు 8 గంటల పని, పెన్షన్‌తో సహా అన్ని ప్రయోజనాలు మంజూరు చేయాలని, సీనియర్ ఉద్యోగులకు 2, 24, 36 సంవత్సరాల సర్వీస్‌కు అదనపు ఇంక్రిమెంట్ మంజూరు చేసి ఆర్థిక ఉన్నతి కల్పించాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ రూ. 5 లక్షలకు, గ్రాట్యుటీ రూ. 5 లక్షలకు పెంచాలని, కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలని, టార్గెట్ మేళా వేధింపులను నిలిపివేయాలని తదితర సమస్యల పరిష్ ఈ కార్యక్రమంలో బిపిఎంలు, ఎబిపిఎంలు వెంకటరమణారెడ్డి, బ్రహ్మచారి, మన్సూర్‌అలీ, పుల్లయ్య, యాకన్నా, సనిల్, సందీప్, నరేష్, దివ్య, స్వాతి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

-మరొకరి తీవ్ర గాయాలు

కోనరావుపేట,ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన కోనరావుపేట మండలం ధర్మారంలో చోటు చేసుకుంది. స్థానికులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కోనరావుపేట గ్రామానికి చెందిన దండు సంజయ్(22)అనే యువకుడు బైక్‌తో కరెంట్ స్తంభానికి ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. సంజయ్ తన స్నేహితుడు గాజుల వినయ్‌తో కలిసి గురువారం మర్తన్‌పేటలో ఓ ఫంక్షన్‌కు వెళ్లి తిరిగి, తన రాయల్‌ఎన్‌ఫీల్డ్ వాహనం పై రాత్రి సమయంలో ఇంటికి వెళ్లుతున్నారు. ధర్మారం రాగానే కల్వర్టు వద్ద రోడ్డు పక్కన ఉన్న కరెంట్‌స్తంభానికి ఢీకొని సంజయ్ అక్కడిక్కడే మృతి చెందగా,వినయ్‌కు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు గమనించి, పోలీస్‌లకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకోని వారిని సిరిసిల్ల హాస్పిటల్‌కు తరలించారు. మృతుని బంధువు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. తీవ్ర గాయాలైనా వినయ్‌ను మెరుగైనా వైద్యం కోసం కరీంనగర్‌కు తరలించారు. మృతుని తండ్రి పదేళ్ల క్రితం ఉరేసుకోని మృతి చెందగా, తల్లి లత, సోదరుడు చరణ్‌లు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## పత్తి చేనులో రైతు మృతి

చందుర్తి, ప్రభాతవార్త:

పత్తి చేనులో రైతు మృతి చెందిన సంఘటన శుక్రవారం చందుర్తి మండలంలో చోటుచేసుకుంది, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మూడపల్లి గ్రామానికి చెందిన మర్రిపల్లి నర్సయ్య (55) రైతు తన వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అక్కడికి వెళ్లి చూడగా నర్సయ్య మృతి చెంది ఉన్నట్లు తెలిపారు. నర్సయ్య కుటుంబంలోని వ్యక్తులు వరుసగా గుండెపోటుతో మృతి చెందుతున్నారని, నర్సయ్య కూడా అదేవిధంగా మృతి చెంది ఉండవచ్చునని అనుమానానించారు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకై ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.

## ప్రమాదవశాత్తు గీత కార్మికుని మృతి



వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉయ్యాల చందర్(39) సంవత్సరాలు అనే గీత కార్మికుడు తాటిచెట్టుపై నుండి పడి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం.... విధి నిర్వహణలో భాగంగా గ్రామ వెలుపల గల చెరువు కట్టపై గల తాటి చెట్టును కల్లు ను తీస్తున్న సమయంలో క్రింద పడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు వారు తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె కలరు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆసిఫ్ తెలిపారు.

# ఆర్డీవోకు సీనియర్ సిటిజెన్స్ అభినందనలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష ఆధ్వర్యంలో సీనియర్ సిటిజెన్స్‌కు ఓటేసేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన రిటర్నింగ్ అధికారి ఆర్డీవో కె.నర్సింహమూర్తిని ఆర్డీవో ఛాంబర్లో కలిసి తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో పుష్పగుచ్చం అందించి సీనియర్ సిటిజెన్స్ అభినందించారు.ఈ సందర్భంగా సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ నడవలేని,అనారోగ్యంతో బాధపడుతున్న 80 ఏళ్ల వయోవృద్దులకు ఇంటి నుంచే ఓటు హక్కు 100 శాతం కల్పించిన,పోలింగ్ రోజు వృద్దులకు వీల్‌చైర్‌తో పాటు ప్రత్యేక క్యూ సౌకర్యం కల్పించడం పట్ల తమ అసోసియేషన్ తరపున ఆర్డీవోకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల అశోక్‌రావు,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్,పి.హన్మంత్‌రెడ్డి,ఎండి యాకూబ్,జగిత్యాల పట్టణ అధ్యక్షులు పి.సతీష్‌రాజ్,కోశాధికారి సింగం గంగాధర్,సంయుక్త కార్యదర్శి ఎండి ఎక్బాల్‌హుస్సేన్,జిల్లా,డివిజన్,పట్టణ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి అభినందనలు

తెలిపిన జగిత్యాల టిఎన్జీవోలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :




తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఆవరణలో టిఎన్జీవో జగిత్యాల జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్,జిల్లా కార్యదర్శి నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు నూతన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వానికి పూర్తిగా సహకరిస్తామని అలాగే ఉద్యోగులకు రావాల్సిన ప్రయోజనాలను ప్రభుత్వం సకాలంలో అందించాలని ఆకాంక్షించారు.ఉద్యోగుల ప్రధాన సమస్యైన సిపిఎస్ రద్దు,పాత పెన్షన్ విధానం అమలు,పిఆర్సీని వెంటనే అమలు చేయడం,పెండింగ్ డిఎలు మంజూరు చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవో నాయకులు షాహిద్ బాబా,రాజేంధర్, రవికుమార్,హకీం, మధుకర్, సుగుణాకర్, నగేష్,ప్రమోద్,భాస్కర్,నాలుగవ తరగతి ఉద్యోగుల అధ్యక్షుడు చంద్రయ్య,మహిళా ఉద్యోగులు మమత, శ్రావణి, ఇంద్రజ, శివాని, రేఖ,ఉద్యోగులు పాల్గొన్నారు.

## పాఠశాల వరాండాలో యథేచ్చగా ఉపాధ్యాయుల ద్విచక్ర వాహనాలు

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల తరగతులకు ఎదురుగా ఉన్న వరాండాలో ఉపాధ్యాయుల ద్విచక్ర వాహనాలు రక్షణ నిమిత్తం పార్క్ చేసి ఉంచిన దృశ్యాలు శుక్రవారం రోజున ప్రభాతవార్త కెమెరాకు చిక్కాయి. వర్షాలకు తడిసి తమ వాహనాలు ఎక్కడ పాడై పోతాయో అనే ఉద్దేశ్యంతో వరాండాపై యథేచ్చగా ఉంచారు. వరాండాలో వాహనాలను ఉంచడం వలన విద్యార్థులకు నడవటానికి కాస్త ఇబ్బందిగానే ఉన్నట్లు తెలిసింది.

## పార్కును వెంటనే శుభ్రపరచాలి

భూపాలపల్లి, డిసెంబర్08, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణంలోని జయశంకర్ పార్కును వెంటనే శుభ్రపరచాలని తెలంగాణ గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి చంద్రగిరి శంకర్ సింగరేణి యాజమాన్యంను కోరారు. గత ఆరు మాసాల నుండి సింగరేణి ఆధ్వర్యంలో నడుస్తున్న పార్కు అపరిశుభ్రంగా ఉన్నందున వాకింగ్‌కు వచ్చే వారు, వ్యాయమం కోసం వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పార్కు మొత్తం చెత్తచెదారం, పిచ్చి మొక్కలతో నిండిపోయినందున పార్కుకు వచ్చేవారంతా అసౌకర్యంకు గురవుతున్నారని, సింగరేణి యాజమాన్యం వెంటనే స్పందించి పార్కును శుభ్రం చేయాలని కోరారు.

## ప్రమాదంలో రెండు కాళ్లు పొగొట్టుకున్న పేద రైతుకు.. వీల్ చైర్ అందించిన ఫౌండేషన్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం ఏరుకల గూడెం గ్రామానికి చెందిన నిరుపేద రైతు నల్ల మల్లారెడ్డి కొద్ది నెలల క్రితం ప్రమాదవశాత్తు తన రెండు కాళ్లు పొగొట్టుకున్నాడు. నడవలేని నిస్సాహస్థితిలో ఉన్న పేద రైతును గుర్తించిన ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్‌ను రైతు కుటుంబం ఆశ్రయించగా, ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపల్ల నరహరి ఐఏఎస్ చొరవతో శుక్రవారం బాధ్యుడు మల్లారెడ్డికి వీల్‌చైర్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో జేడి రాజుతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. ఫౌండేషన్‌కు ఏరుకల గూడెం గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# అంబాలలో వైన్ షాప్ ఎదుట గ్రామస్థులు ఆందోళన

కమలాపూర్, ప్రభాత వార్త:



హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని అంబాల గ్రామ ప్రధాన రహదారిపై ఉన్న వైన్ షాప్ ను ఇక్కడి నుండి వెంటనే తరలించాలంటూ గ్రామస్తులు ఆందోళనకు దిగారు. కాలనీలోని మహిళలు, పెద్దలు వైన్ షాప్ ఎదుట బైఠాయించి వైన్ షాప్ ను ఇక్కడి నుండి తరలించే వరకు షాపును ఓపెన్ చేయవద్దని, ఆఫీసర్ ల నిర్లక్ష్యం విడాలని నినాదించారు. ఇప్పటికే పలుమార్లు ఆఫీసర్లకు చెప్పిన పట్టించుకోవడం లేదని, వైన్ షాప్ కు వచ్చిపోయే మద్యం ప్రియులతో మహిళలకు ఇబ్బంది కలుగుతుందని, షాప్ పరిసర ప్రాంతాల్లో మూత్ర విసర్జన చేయడంతో దుర్వాసన వస్తుందని, భరించలేకపోతున్నామని వాపోయారు. గత వారం రోజుల క్రితం ధర్నా చేసినప్పటికీ, సంబంధిత శాఖ ఆఫీసర్లు పట్టించుకోవడం లేదని, సమస్య పరిష్కారం అయ్యే వరకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కాలనీ వాసులతో మాట్లాడి సమస్య పరిష్కారం కు చొరవ చూపుతామని చెప్పారు. దానితో ప్రజలు ఆందోళన చేపట్టిన సమస్య సద్దుమణిగింది.

## మంత్రి కొండా సురేఖకు శుభాకాంక్షలు తెలియజేసిన యూత్ కాంగ్రెస్ నాయకుడు



ప్రభాతవార్త-సుబేదారి:
కొండా సురేఖకు మంత్రి పదవి దక్కడంతో శుభాకాంక్షలు యూత్ కాంగ్రెస్ నాయకుడు తోట పవన్ తెలియజేశారు. శుక్రవారం హనుమకొండ రాంనగర్‌లోని కొండా సురేఖ ఇంటి వద్ద కోలాహలం నెలకొంది. సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్లో వరంగల్ జిల్లాకు చెందిన కొండా సురేఖకు మంత్రి పదవి రావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమంలో హన్మకొండ యూత్ కాంగ్రెస్ నాయకులు తోట పవన్ పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.




## కేయూ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 8
ప్రభాతవార్త :
కేయూలో చాలాకాంటా పనిచేస్తున్న ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కేయూ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ప్రొ. ఈసం నారాయణ, డాక్టర్ పుల్లా శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం కేయూ రిజిస్ట్రార్ ప్రొ. టి. శ్రీనివాసరావును కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందచేశారు. ఈసందర్భంగా ప్రొఫెసర్ ఈసం నారాయణ, డాక్టర్ పుల్లా శ్రీనివాస్‌లు మాట్లాడుతూ 86మంది ఉద్యోగుల ఆర్‌పీఎస్‌లు అమలు చేయాలని, డిప్యూటీ రిజిస్ట్రార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, సూపరింటెండెంట్, జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు ప్రమోషన్లు కల్పించాల న్నారు. మరణించిన రెగ్యులర్, దినసరి వేతన, లంసం ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాలను చేపట్టాలని డిమాండ్‌చేశారు. గత ఆరేళ్లనుంచి తాత్కాలిక ఉద్యోగుల జీతాలను పెంచలేదని, ఇప్పటికైనా జీతాలు పెంచాలని కోరారు. ఉద్యోగుల కోరిక మేరకు బదిలీలు చేపట్టాలని అన్నారు. పరీక్షల విభాగం, అడ్మినిస్ట్రేషన్ విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగులకు అదనపు జీతం చెల్లించాలని అన్నారు. వర్సిటీ ఉద్యోగి కుమారస్వామిని తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని కోరారు. దూరవిద్య కేంద్ర ఉద్యోగి డాక్టర్ సంగాల ఎఫ్రామ్‌రాజ్‌ను అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పథోన్నతి కల్పించాలన్నారు. అర్హులైన నాల్గవ తరగతి ఉద్యోగులు బొక్క మొగిలి, భరత్, సుమన్, రవి, మహేందర్, రాజన్న, నాగరాజు, ప్రవీణ్‌లకు టేబుల్‌వర్క్ విధులు కేటాయించాలని అన్నారు. రిజిస్ట్రార్‌ను కలిసిన వారిలో ప్రొఫెసర్ ఈసం నారాయణ, డాక్టర్ పుల్లా శ్రీనివాసతోపాటు ఉద్యోగుల సంఘం నేతలు దామెర ప్రకాష్, నమిండ్ల కిరణ్‌కుమార్, బొక్క మొగిలి, వై. రవికుమార్, గాదె సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## టీజెఎస్ అధినేత ప్రొఫెసర్ కోదండరాంను కలిసిన ప్రజా సంఘాలు



ప్రభాతవార్త-బాలసముద్రం:
బిఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ని గద్ద దింపిన సందర్భంగా టీజెఎస్ అధినేత ప్రొఫెషర్ కోదండరాంకొ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పుష్ప గుచ్చాలతో ఉద్యమం అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఆర్‌టీసీ కార్మిక బహుజన ఫ్రంట్ రాష్ట్ర చైర్మన్ గోధుమల కుమారస్వామి, ఆర్ఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే, టీజెఎస్ ప్రధాన కార్యదర్శి ధర్మ అర్జున్, తెలంగాణ రాష్ట్ర ఫారెస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మొజాల్ అలీ ఖాన్, ప్రధాన కార్యదర్శి బేతి శ్రీనివాస్ రెడ్డి, సికింద్రాబాద్ బార్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి ఐల కొమురయ్య, సయ్యద్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ప్రభుత్వానికి అభినందనలు తెలిపిన కేయూ కాంట్రాక్టు అధ్యాపకులు




ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 8
ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించి అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నూతన మంత్రిమండలికి కేయూ కాంట్రాక్టు టీచర్స్ అసోసియేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వేదికగా హర్షధ్వనులతో అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా కేయూ సీటీఏ జాక్‌చైర్మన్ డాక్టర్ పి. కరుణాకర్ రావు మాట్లాడుతూ ప్రగతి భవన్‌కు మహాత్మా జ్యోతిరావుపూలే భవన్‌గా నామకరనం చేస్తూ ప్రజాదర్బారు నిర్వహిస్తూ ప్రజాస్వామయ బద్దంగా ప్రజారంజక పాలనవైపు ప్రయత్నం చేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలుపుతూ అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి 12విశ్వవిద్యాలయాలలో గత ఇరవై సంవత్సరాల నుంచి కాంట్రాక్టు పద్ధతిపై పనిచేస్తున్న అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని, ప్రభుత్వ యూనివర్శిటీలపై ప్రత్యేక దృష్టిపెట్టి వాటిని బలోపేతం చేయడానికి కృషిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు డాక్టర్ మామిడి లింగయ్య, డాక్టర్ చిర్రరాజు, డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ ఎల్. జితేందర్, డాక్టర్ మాదాసి కనకయ్య, డాక్టర్ పల్లా రమేష్, డాక్టర్ సతీష్‌కుమార్, డాక్టర్ జూల సత్యం, డాక్టర్ బి. ప్రసాద్, డాక్టర్ ఎ. శ్రీలత, డాక్టర్ ఎ. సునీత, డాక్టర్ కె. సాయిశరణ్, జె. చందులాల్, డాక్టర్ బి. శ్రీనివాస్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## మేధో సంపత్తి నిరంతర ప్రక్రియ



ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 8 ప్రభాతవార్త :
మేధోసంపత్తి అనేది నిరంతర అనంత ప్రక్రియ అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ ఇంటలెక్చువల్ ప్రాపర్టి రైట్స్‌సెల్ ఆధ్వర్యంలో సంచాలకులు ఆచార్య ఎన్. ప్రసాద్ అధ్యక్షతన విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో ఉదయం నిర్వహించిన ఇంటలెక్చువల్ ప్రాపర్టి రైట్స్ అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వీసీ హాజరై ఉద్యోగులను, పరిశోధకులను, విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. మానవ జీవన పరిణామాక్రమం నుంచే ఈ అంశం ప్రాధాన్యత సంతరించుకుంది కానీ దీని విస్తృతి, పరిధి, వాణిజ్యక్రమం ఆర్థికసంస్కరణల నేపథ్యంలో పెరిగిందన్నారు. ఇన్నోవేషన్‌లు, డిస్కవరీలు జరిగిన సమయంలో దీనిపై హక్కు ఎవరు పొందుతారు, తదనంతర లాభాలు ఎవరు అనుభవిస్తారు అని ప్రశ్నించారు. వ్యక్తి మేధో వికాసం అనేది సృజనతో కూడుకుంటుంది. దీనికి అంతం ఉండదని, ఇది ఏ కొద్ది మందికి పరిమితం కాదని, పరిశోధనల ఫలితాలు సామాన్య ప్రజానీకానికి అందాలన్నారు. పరివర్తన, అభివృద్ధి వేర్వేరు అన్నారు. ఈకార్యక్రమంలో టీఎస్. కాస్ట్ ప్రాజెక్టు సైంటిస్ట్ డాక్టర్‌రాధికారెడ్డి వంగాల, ఐపీ ఆర్ డైరెక్టర్ అశోక్ దొప్పలపూడి, మేధోసంపత్తి హక్కులపై వస్తున్న మార్పులు, అదేవిధంగా ఈ అంశంలో ఉన్న అవకాశాలు వివరించారు. బోధన, పరిశోధకులు, ఒప్పంద, పార్ట్‌టైం అధ్యాపకులు పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం



### -బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి

పరకాల, డిసెంబర్ 8, ప్రభాతవార్త
అన్నదానం మహాదానం అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి అన్నారు. కార్తీక మాసం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని భవాని కుంకుమేశ్వరస్వామి దేవాలయంలో మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయచందర్‌రెడ్డి హాజరై తొలుత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసంలో శివాలయాల వద్ద స్వామిఅమ్మవార్లను దర్శించుకునే భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం చాలా మంది పుణ్యకార్యక్రమని పేర్కొన్నారు. అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పుణ్యం లభిస్తుందని అన్నారు. నిరుపేదలకు తమవంతు సహాయం అందించడానికి ప్రతి ఒక్కరు ముందుకురావాలని సూచించారు. ఆలయ కమిటీ మాజీ చర్మన్ గందే వెంకటేశ్వర్లు, బిజెపి మహిళా నాయకురాలు వేలిశెట్టి శారద, భక్తులు పాల్గొన్నారు.

## రేపు కార్తీక వనభోజనాలు

పరకాల, డిసెంబర్ 8, ప్రభాతవార్త
పరకాల మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 10న ఆదివారం కార్తీక వనభోజనాలు కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు సూర్యదేవర సదానందం పేర్కొన్నారు. కార్తీకమాస ఆదివారాన్ని పురస్కరించుకొని పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయ సమీపంలో కార్తీక వనభోజనాలు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా గల ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున హాజరై, కార్తీక వనభోజనాలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# వైభవంగా సాగినపల్లి వేట మహోత్సవం





**నర్సంపేట, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయం ప్రాంగణంలో వ్యవస్థాపన చైర్మన్ ఉత్తమ సేవా అవార్డు గ్రహిత కీర్తిశేషులు శింగిరికొండ రామాంజనేయులు గుప్తా ఆశీస్సులతో ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో 23వ మండల పూజామహో త్సవంలో 23వ మహా అన్నదానంలో పల్లివేట దాతగా గోగుల రాణాప్రతాప్‌రెడ్డి కుటుంబ సమీతంగా పాల్గొనగా ఆలయ ప్రధాన అర్చకులు సి.వెంకటేష్‌శర్మ గురుస్వాములు పూజా నిర్వహణలో ఆలయ చైర్మన్ చేతుల మీదుగా కుటుంబ సమేతంగా నూతన వస్త్రాలు దరించి గర్భగుడిలోని స్వామి వారిని మండపంలోకి తీసుకురాగా పుష్పాబిషకంతో పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి సర్వసైన్య అధ్యక్షుడు గోగుల రాణాప్రతాప్‌రెడ్డి శిరస్సు పై స్వీకరించగా కోలాటా బృందాలు మంగళ వాయిద్యాలు నర్సంపేట కిక్కిరిసి పోయేలా భక్తులు పాల్గొనగా ఆలయ ముఖ ద్వారంలో గుమ్మడి కాయ టెంకాయలు సమర్పించగా గొప్ప ర్యాలీగా నగరాన్ని తిలకింపచేస్తూ ప్రధాన ద్వారాలు గుండా నగర పంచాయతీ చేరుకోగా చైర్మన్ గుంటి రజిని కిషన్ దంపతులకు చేతుల మీదుగా నూతన వస్త్రాలు స్వీకరించి మంగళహారతులతో స్వాగతిస్తూ నగర పంచాయతీ ఆవరణంలో అందాలను తిలకిస్తూ అడవి ప్రాంగణం అలంకరించగా స్వామి వారు అడవిలో వేట సాగించి చిరుతపురుల సైతం తన భక్తిలో పరవశింప చేసుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోగులు ప్రతాప్‌రెడ్డి, జయశ్రీ, గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, లక్ష్మిభార్గవి, జనగాం రామారావు, సాంబలక్ష్మి, వద్దూరి తిరుమలచారి, కాకతీయ గురుకులం రుద్రగూడెం గుజ్జుల మాధవరెడ్డి పద్మ, ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా, మాదారపు చంద్రశేఖర్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# కోదండరాంను కలిసిన జనసమితి నాయకులు



**నర్సంపేట, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

తెలంగాణ ఉద్యమ సారథి తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫేసర్ కోదండ రాంని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. తెలంగాణ జనసమితి పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్‌జావిద్, రాష్ట్ర కమిటీ సభ్యులు గుంటి రామచంద్రబోనగాని రవీందర్, డివిజన్ నాయకులు సందానం, నోమాల్ కలిశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో 2009 నుంచి ప్రొఫేసర్ కోదండరాం నాయకత్వంలో జేఏసీ, తెలంగాణ జనసమితి పార్టీలో బాధ్యతగా పనిచేసిన వారిని తగిన ప్రాతినిధ్యం కల్పించాలని ప్రొఫేసర్ కోదండరామ్‌ని కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక బాధ్యతలు ఇవ్వాలని తెలంగాణ జనసమితి పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ఏర్పాటుకు తమ ఆరోగ్యాలను ఆర్థికంగా మానసికంగా శారీరకంగా ఎంతో నష్టపోయి ఉన్నటువంటి ఉద్యమకారులు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు.

## రైతులకు ఉచితంగా కోడెదూడలు పంపిణి



**నెక్కొండ, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

మంజునాథ గోశాల ఆధ్వర్యంలో గ్రామం ఏబీతండా మండలంలో తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అద్యక్షులు మహేష్ అగర్వాల్ చేతుల మీదుగా రాజరాజేశ్వరదేవస్థాన కోడదూడలను 10మంది రైతులకు ఉచితంగా కోడెదూడలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహేష్‌అగర్వాల్ మాట్లాడతూ దేశానికి రాష్ట్రానికి రైతు వెన్నుముఖ అలాంటి రైతు వ్యవసాయ రంగంలో ఆదుకోవడం భరోసా కల్పించడం రైతుకు సంపదను అందించడం కంటే ఒక గొప్ప సంపదలేదని రైతులు గోవులను పెంచడం వలన వాటి నుండి వచ్చే పెడా మూత్రం ద్వారా సేంద్రీయ పద్దతిలో పంటలు పండించుకొని అధికమైన దిగుబడి పొందవచ్చని ఫెస్టిసైడ్స్ వాడడం వలన భూమి సారవంతం దెబ్బతిని రానున్న భవిష్యత్ తరాలకు విషపూరితమైన నేలను అందించిన వారమవుతామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ దుర్గం రోజు, గ్రామ సర్పంచ్ పూర్ణ, వార్డు మెంబర్ వెంకన్న, రోజా గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తుడుందెబ్బ ములుగు జిల్లా నూతన జిల్లా అధ్యక్షుడిగా కుర్సం రవి దొర

**ఏటూరునాగారం రూరల్,ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో గిరిజన భవన్‌లో ఆదివాసీ హక్కులు పోరాట సమితి, తుడుందెబ్బ అనుబంధ సంఘం ఆదివాసీ ఉద్యోగుల సంఘ(తుడుందెబ్బ) నూతన అధ్యక్షులుగా కుర్సం రవి దొరని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివాసీ ఉద్యోగుల సంఘం ములుగు జిల్లాలో 5వ షెడ్యూల్ భూభాగంలో ఉన్న అన్ని ప్రభుత్వ, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్‌లో పని చేసే ఆదివాసీ ఉద్యోగుల సమస్యలపై పనిచేస్తుందని, ఏజెన్సీ ప్రాంతంలో పనిచేసే అన్ని శాఖల ఉద్యోగుల సమస్యలుపై ఎప్పటికి అప్పుడు స్పందించి, ఉద్యోగుల సమస్యల సాధనకై ఆదివాసీ ఉద్యోగుల సంఘం, తుడుందెబ్బ పని చేస్తుందని, నూతన ములుగు జిల్లా కమిటీ అధ్యక్షులు కుర్సం రవి దొరకీ తుడెందెబ్బ, విద్యార్థి, మహిళా, ఏటీఎఫ్ సంఘాల నాయకులు తదితరులు అభినందనలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు

**నడిగూడెం, డిసెంబర్ 8 ప్రభాతవార్త**

రాష్ట్ర మంత్రిగా నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రమాణ సీ్వకారం చేసిన నేపధ్యంలో శుక్రవారం మండల కేంద్రమైన నడిగూడెం, పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూతుకూరి వెంకటరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్‌లు మాటాడుతూ రాష్ట్ర భవిష్యత్, అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్య పడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. ఇప్పటికే రెండు గ్యారెంటీలపై సంతకాలు కూడా చేశారన్నారు. నేడు సోనియాగాంధీ పుట్టిన రోజును ఘనంగా నిర్వహించాలని కోరారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం కాంగ్రెస్ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## గిర్నిబావిలో ఎమ్మెల్యే దొంతికి ఘన స్వాగతం



**దుగ్గొండి, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మండలంలోని గిర్నిబావిలో గురువారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. హైదరాబాద్ నుండి మొదటగా నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యునిగా గెలుపొందిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి వివిధ గ్రామాల నుండి మహిళలు, కార్యకర్తలు తండోప తండాలుగా తరలివచ్చి స్వాగతం పలికారు. అనంతరం టపాకాయలు పేల్చి విజయోత్సవ ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు, నియోజకవర్గ ఇంచార్జి తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు, బీరం సంజీవరెడ్డి, చుక్క రమేష్, పాల్వాయి శ్రీనివాస్, చెన్నూరి కిరణ్‌రెడ్డి, మట్ట రాజు, ఎడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, సొడారపు బాలయ్య, గిన్నెస్వామి, బొనగోని ఆగయ్య, వేముల ఇంద్రదేవ్, ఒలిగె నర్సింగరావు, కోమాండ్ల సూరయ్య, రడం రాజేందర్, సొడారపు రాజు, రఘుపతిరెడ్డి, పెండ్యాల సాంబయ్య, బొనగానిఆగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పనికర నూతన అధ్యక్షుడిగా చెరుకు యాకయ్య



**నెక్కొండ, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

నెక్కొండ మండలంలోని పనికర కాంగ్రెస్ పార్టీ గ్రామ నూతన అధ్యక్షుడిగా చెరుకు యాకయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షుడు ముద్రబోయిన నాగరాజు, కార్యదర్శి కొత్త రవీందర్‌రెడ్డి, ముఖ్య సలహాదారు మెండే రమేష్, గ్రామ యూత్ అధ్యక్షుడు వరంగంటి అఖిల్, యూత్ ఉపాధ్యక్షుడు కేశబోయిన శ్రీను, కార్యదర్శి బండారి రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడు యాకయ్య మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల నాయకులు టిపిసిసి మెంబర్ సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బక్కి అశోక్ కృతజ్ఞతలు తెలిపారు.

# మంత్రి సీతక్కకు చెన్నోజు మనస్ఫూర్తి శుభాకాంక్షలు

**మంత్రి సీతక్కను కలిసిన కాంగ్రేస్ నాయకులు**
**బొకే అందించి శుభాకాంక్షలు తెలిపిన వెంకటాపూర్ మండల పార్టీ అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ**



**ములుగు, డిసెంబర్ 8, ప్రభాతవార్త :**
ములుగు నియోజకవర్గంలో కాంగ్రేస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో నిలిచి సమీప బిఆర్ఎస్ అభ్యర్థిపై భారీ మెజార్టీతో గెలుపొంది, రేవంత్ రెడ్డి కేబినేట్‌లో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పదవి దక్కించుకొని ప్రమాణ స్వీకారం చేసిన సీతక్కను వెంకటాపూర్ మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పూల గుచ్ఛం అందించి మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు నియోజకవర్గ ప్రజల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన సీతక్క, తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖా మంత్రిగా నియామకం కావడం ములుగు నియోజకవర్గ ప్రజల అదృష్టమని ఆయన తెలిపారు. ములుగు ఏజెన్సీ ప్రాంతంలో నిరుపేద ఆదివాసీ గిరిజనులతో పాటు అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి సీతక్క పాటుపడుతుందని, ఇప్పటి నుండి ములుగు ప్రజల కష్టాలు కడతేరినట్లేనని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వెంకటాపూర్ మండల పార్టీ అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మూడు వీరేష్ నాయక్, యూత్ కాంగ్రేస్ మండల అధ్యక్షులు కట్టెకోళ్ల వెంకటేష్, లక్ష్మీదేవిపేట గ్రామ కమిటీ అధ్యక్షులు కొండ తిరుపతి, కాంగ్రేస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు ఎండీ. వసీం, గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు ముడిగె రవి కుమార్, సీనియర్ నాయకులు సల్పాల రవి, లోకుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువత అగ్నివీర్, అగ్నిపథ్ ను సద్వినియోగం చేసుకోవాలి

**సీనియర్ నాన్ కమీషన్డ్ ఆఫీసర్ రాజేశ్**
**సీనియర్ నాన్ కమీషన్డ్ ఆఫీసర్ మిత్రా**



**ములుగు, డిసెంబర్ 8, ప్రభాతవార్త :**
టిఎస్ఆర్ఎస్ బండారుపల్లి గురుకులం, టిటిడబ్ల్యుఆర్ఎస్ ఇంచెర్ల, కేజిబివి ములుగు, టిఎస్ మోడల్ స్కూల్ ములుగు పాఠశాలల్లో శుక్రవారం సీనియర్ నాన్ కమీషన్డ్ ఆఫీసర్ రాజేశ్, నాన్ కమీషన్డ్ ఆఫీసర్ మిత్రా ఆధ్వర్యంలో ఇండియన్ ఏయిర్ఫోర్స్ లో ఉద్యోగావకాశాలు, అగ్నివీర్, అగ్నిపథ్ పథకాల గురించి శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేశ్ మాట్లాడుతూ విద్యార్థులు తమ యొక్క ఉజ్వల భవిష్యత్తు కోసం ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో జాయిన్ కావాలని సూచించారు. యువకులు దేశ సేవలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ జి. పాణిని, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ కుమార స్వామి, విద్యాశాఖ కో ఆర్డినేటర్‌లు అర్శం రాజు, సాంబయ్య, వైస్ ప్రిన్సిపాల్ విజేందర్, డిసిఈబి సహాయ కార్యదర్శి యాసం విక్రం రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అధ్వానంగా ఒడ్డుగూడెం రోడ్డు పనులు..?

**-కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్న వైనం -అధికారులు కూడా పట్టించుకోకపోవడంలో అంతర్యం ఏమిటి ? -నాసిరకంగా చేయడంతో మేడారం జాతర అనంతరం కనుమరుగేనా ? -కోట్లతో చేపట్టిన పనులతోనూ గిరిజనులు ఇబ్బంది పడాల్సిందే ? -క్వాలిటీ కంట్రోల్ అధికారులు అసలే పట్టించుకోరా ?**





**మేడారం, ప్రభాతవార్త :**
గిరిజనులు నివసిస్తున్న అటవీ గ్రామం అయిన ఒడ్డిగూడెం రోడ్డు పనులు అధ్వానంగా ఉన్నాయంటున్నారు. పనులు కనీసం సంవత్సరం కాలం పాటు అయినా ఉంటాయా అని గిరిజనులు ప్రశ్నిసు _న్నారు. పస్రా సమీపం లోని గుండ్లవాగు ఒడ్డు నుండి ఒడ్డుగూడెం దాక బీటీ రోడ్డు పనులు నడుస్తున్నాయి. పనులు చేసిన సమయంలో సంబందిత శాఖ అధికారులు కూడా ఉండలేదంటున్నారు. రోడ్డుపై పోసిన కంకర నాణ్యతగా లేకపోవడంతో వాహనాలు నడవడంతో దుమ్ములేస్తుంది. లింగాల నుండి వస్తున్న వాహనాలు పస్రా నుండి పోతున్న వాహనాలు వేగంగా వచ్చి గుద్దుకునే విధంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందంటున్నారు.

**-అధికారుల నిర్లక్ష్యమే కారణమా ..?**

అధికారుల నిర్లక్ష్యమే కారణమా అని గిరిజనులు అంటున్నారు. పనులు సమయంలో అధికారుల నుండి పనులు ఏ విధంగా చేస్తున్నారు..? నాణ్యతగా ఉన్నాయా ? నాసిరకంగా చేస్తున్నారా ? అనేది పరిశీలించాలి. అప్పుడే కాంట్రాక్టర్ పనులను క్వాలిటీగా చేసే అవకాశం ఉంటుంది. నేల రోజులుగా పనులు జరుగుతున్నవి. ఎప్పుడో ఒక్కసారి సంబంధిత శాఖ అధికారులు ఇలా వచ్చి అలా వెళ్తే పనులు ఏ విధంగా ఉన్నవి, ఎలా తెలుస్తాయి అని గిరిజన ప్రజాప్రతినిధులు ఆరోపిస్తున్నారు. తుడుందెబ్బ జిల్లా నాయకులు ముద్దబోయిన రవి రోడ్డును సందర్శించారు. ఒడ్డిగూడెం రోడ్డు సందర్శించిన తరువాత ఆయన మాట్లాడుతూ .. పనులు ఇష్టారాజ్యంగా చేస్తున్నారు. నిర్లక్ష్యంగా కనిపిస్తుందని అంటున్నారు.

**-రోడ్డు 10 కాలాల పాటు ఉంటుందా ?**

గుండ్లవాగు నుండి ఒడ్డిగూడెం వరకు చేస్తున్న బీడీ రోడ్డు పనులు పది కాలాల పాటు మన్నికగా ఉంటుందా అని సర్వత్రా సందేహాలు వ్యక్తం చేస్తున్నాయి. ఏజెన్సీలో నివసిస్తున్న గిరిజనులకు రావాల్సిన రవాణా సౌకర్యం కల్పించడం కోసం కేంద్ర ప్రభుత్వం కోట్లాది నిధులను మంజూరు చేసింది. కానీ పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌లు మాత్రం అధికారులు కుమ్మక్కై పనులు నాసిరకంగా చేస్తున్నారు. అందుకోసం మంజూరైన నిధులను కాజేస్తున్నారు. పనులు బాగా లేకపోవడం, వాహనాల రద్దీతో రోడ్డుకు ఏడాది కాలం పాటు లేకుండా పోతుందంటున్నారు. గడిచిన 5 సంవత్సరాల క్రితం కోట్లాది రూపాయలతో లింగాల నుండి గుండ్ల వాగు వరకు రోడ్డు నిర్మించారు. పనులు బాగా లేకపోవడంతో మహాజాతర అనంతరం రోడ్డుపై బీటీ కొట్టుకుపోయి అక్కడక్కడ గుంతలు పడ్డాయి. వాహనాలు నడవలేకుండా ప్రమాదకరంగా మారింది. ఇప్పుడు చేసే రోడ్డు కూడా పటిష్టంగా చేయాలని కోరుతున్నారు.

# ములుగు వార్త

## టీఎన్జీవోస్ ఉద్యోగులకు అండగా ఉంటా

**టీఎన్జీవోస్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోలు రాజు**




**ములుగు, డిసెంబర్ 8, ప్రభాతవార్త :**
టీఎన్జీవోస్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టీఎన్జీవోస్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోలు రాజు అన్నారు. టీఎన్జీవోస్ సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు రాజేశ్వర్ రావు, కోశాధికారి భూక్య లాల్ నాయక్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం ములుగులో పోలు రాజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎన్జీవోస్ ఉద్యోగులకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తూ వారికి అండగా ఉంటానని ఆయన తెలిపారు. ఉద్యోగులు సంఘటితంగా ఉండాలని నూతనంగా ఏర్పడిన ప్రభుత్వానికి నిబద్ధతతో పనిచేస్తూ ప్రజా సంక్షేమానికి మన వంతు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రసిడెంట్‌లు చైతన్య, కుమార స్వామి, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్, అంగన్ వాడీ జిల్లా కన్వీనర్ సరోజన, అంగన్ వాడీ అధ్యక్షురాలు సునీత, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ తుల రవి, శ్రీ లక్ష్మీ, శ్రావ్య, సింధు, మౌనిక, ములుగు ఈఓ పెంట రఘు, కిశోర్, టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతి కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**టిఎస్ఆర్ఈఐఎస్ స్టేట్ సెక్రటరీ రమణ కుమార్**

**ములుగు, డిసెంబర్ 8, ప్రభాతవార్త :**
పాఠశాల విద్యాశాఖ ఉన్నతి పాఠశాలల్లో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఉన్నతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిఎస్ఆర్ఈఐఎస్ స్టేట్ సెక్రటరీ రమణ కుమార్ అన్నారు. ములుగు జిల్లాలోని టిఎస్ఆర్ఎస్ బండారుపల్లి, టిఎస్ఎంఎస్ జవహర్ నగర్ పాఠశాలలను స్టేట్ సెక్రటరీ రమణ కుమార్, ఆర్జెడీ వరంగల్ సత్యనారాయణ రెడ్డి ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలల్లో ఉన్నతి అమలు తీరును, రికార్డుల నిర్వహణను తనిఖీ చేయడం జరుగింది. ప్రతి తరగతిని, ఉపాధ్యాయుల తరగతి గది బోధనను, విద్యార్థుల సామార్థ్యాలను పరిశీలించడం జరిగింది. అనంతరం ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఉన్నతి సోపానాలను పాటించాలని, ప్రధానోపాధ్యాయులు విధిగా ప్రతిరోజు ఒక ఉపాధ్యాయుడి తరగతి గది పరిశీలన చేయాలని, వాటిని స్కూల్ ఎడ్యూకేషన్ యాప్‌లో నమోదు చేయాలని, ప్రతి నెల 27 వ తేదీ లోగా ఉన్నతిపై నెలవారి రివ్యూ ఉపాధ్యాయుల సమావేశంలో చర్చించాలని తెలిపారు. బోధనలో టిఎల్ఎం, సాంకేతిక పరికరాలను, ఐఎఫ్‌పి పానల్స్ నివియోగస్తూ కృత్యాధార బోధన చేసే ప్రయత్నం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కోనుగోలులు వెంటనే ప్రారంభించాలి

తొర్రూరు,డిసెంబర్ 08,ప్రభాతవార్త

వర్షాకాలం రైతులు పండించిన ధాన్యం కొనుగోలను వెంటనే ప్రారంభించాలని సిపిఐ (ఎంఎల్) ప్రజాపంద మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం తొర్రూర్‌లోని ప్రజాపందా పార్టీ కార్యాయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల హడావిడి ముగిసిందన్నారు. రైతులు గత మూడు రోజులుగా తుఫాన్ తో కురిసిన వర్షాలకు కల్లాల మీద,కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ధాన్యన్ని తడవకుండా కాపాడటానికి అనేక కష్టాలు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని యుద్ధ ప్రాతిపదికన కల్లాలలో ధాన్యం కొనుగోలు



ప్రారంభించాలని కోరారు. వర్షానికి తడిసి రంగు మారిన ధాన్యాన్ని తేమతో ఉన్న ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని అన్నారు. ఆరుగాలం కష్టపడ్డ రైతు పెరిగిన పంట పెట్టుబడి తోడు వరి కోత మిషన్ల కొరత వారి అధిక దోపిడితో రైతులు కృంగి పోతున్నారన్నారు. తుఫాను ప్రభావంతో తడిసి దెబ్బతిన్న పశుగ్రాసంతో రైతుకు కష్టాలు తప్పడం లేదన్నారు. భారీ వర్షాలతో దెబ్బ తిన్న మిర్చి, పత్తి, మొక్కజొన్న, కూరగాయల పంటలను వ్యవ సాయ శాఖ అధికారుల ద్వారా సర్వే చేయించి రైతుకు నష్టపరిహారం ఇవ్వా లని ఆయన డిమాండ్ చేశారు. అధికారులు స్పందించ పోతే బాధిత రైతాంగంతో ఆందో ళన తప్పదని హెచ్చ రించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) ప్రజాపందా తొర్రూరు డివిజన్ కార్య దర్శి ముంజంపల్లి వీరన్న,ఐఎఫ్టియు నాయకులు ఎండి షరీఫ్ శ్రీరాం పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రేవూరి ఘన సన్మానం

పరకాల, డిసెంబర్ 8, ప్రభాతవార్త



పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్‌అలీ శుక్రవారం పరకాల శాసనసభ్యుడు రేవూరిప్రకాష్ రెడ్డిని ఆయన స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా ఆలీ శాలువాతో సత్కరించి శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం మహ్మద్ అలీ మట్లాడుతూ రేవూరి ప్రకాష్‌రెడ్డి పరకాల ఎమ్మెల్యేగా విజయం సాధించడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు సంతోషంగా ఉన్నారన్నారు. ఇది ప్రజా విజయమని పార్టీ విజయం కొరకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఇందులో భాగస్వామ్యం ఉందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు ఆశయాల సాధన కొరకు, కాంగ్రెస్ ఆరు గ్యారంటీ వంటి పథకాల అమలులో ప్రజల్లో పార్టీకి ప్రభుత్వానికి మంచి పేరు రావడం ఖాయమన్నారు. టిఆర్ఎస్ నాయకుల అవినీతి అక్రమాలకు ప్రజలు చెక్ పెట్టారని, ఆ పార్టీ పరాజయం పాలవడం ఇందుకు తార్కనమన్నారు. ఈ కార్యక్రమంలో మంద నాగరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధాన సేవకుడిగా పనిచేస్తా

## -రాజకీయంలో ఉన్నంత వరకు ప్రజలే నా ఊపిరి
## -ఎమ్మెల్యే దొంతికి ఘన స్వాగతం పలికిన ప్రజలు

నర్సంపేట, డిసెంబర్ 8, ప్రభాతవార్త

నియోజకవర్గ అభివృద్ధికి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రధాన సేవకుడిగా పనిచేస్తాని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా గెలు పొందిన దొంతి మాధవరెడ్డి శుక్రవారం నర్సంపేటకు వచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు, ప్రజలు గిర్నిబావి సెంటర్‌లో ఘనస్వాగతం పలికారు. అక్కడి నుండి ప్రధాన రహదారి గుండా ర్యాలీగా నర్సంపేటకు బయల్దేరిన మాధవరెడ్డి వరంగల్ రోడ్డులోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరులకు నివాళ్లర్పించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అక్కడి నుండి బయల్దేరి ద్వారకపేట ఎంఎఆర్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన అభినందన సభలో పాల్గొని మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా నర్సంపేట ప్రజలు రాజకీయంగా నన్నెంతో ఆదరించారని రాజకీయ పదవులు చేపట్టిన తాను నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేశానన్నారు. అధికారం లేకున్నా ప్రజలతో మమేకమై ఉన్నందునే ఈ రోజు నన్ను గెలిపించారన్నారు. ప్రత్యేక తెలంగాణ



ఆవిర్భవించిన అనంతరం ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వం నీళ్లు, నిధులు, నియమకాలు చేపడుతామని చెప్పి 25వేల కోట్ల మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని పదేళ్లల సుమారు ఆరు లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టారన్నారు. ఏ ఆశయం కోసం అయితే కాంగ్రెస్ అధి కారం లోకి వచ్చిందో ఏ వాగ్ధానాలైతే ఇచ్చామో వాటిని ఖచ్చితంగా అమలు చేయడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. రాజకీయ పరంగా రాష్ట్రంలో నర్సంపేట నియోజకవర్గానికి ఒక ప్రత్యేకమైన ప్రాముఖ్య ఉందన్నారు. 25 సంవత్సరాలు కమ్యూనిస్టుల ఏలుబడిలో ఉన్న నర్సంపేట 1994 నుంచి ప్రజాస్వామ్య పార్టీల పాలనతో ఉందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఇక్కడ కూడా తనను పార్టీ అభ్యర్థిగా చేతి గుర్తుపై గెలిపించుకోవడం ఎంతో హర్షదా యకమన్నారు. ప్రజల ఆశీర్వాదం ఇలానే ఉంటే రాజకీ యాలలో ఉన్నంత వరకు అందరిని కడుపులో పెట్టుకొని చూసుకుంటానని ప్రజాసేవకే నా జీవితం అంకితం చేస్తానని అన్నారు. తన గెలుపుకు కృషి చేసిన నియోజకవర్గ ప్రజలందరికి మరోసారి రుణపడి ఉంటానన్నారు. ఈ సందర్భంగా మాధవరెడ్డిని పోలీస్‌శాఖ, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వర్తక వ్యాపార సంఘాలు, డీలర్స్ అసోసియేషన్, మహిళా నేతలు యువకులు, రైతులు పలు వర్గాల ప్రజలు పూలమాలలు శాలువాలతో సన్మా నించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు దేవేందర్ రావు, నర్సంపేట పట్టణాధ్యక్షుడు బత్తిని రాజేందర్, మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు రాలు కర్నాటి పార్వతమ్మ, జడ్పి ఫ్లోర్ లీడర్ వేముల



సాంబయ్యగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు బీరం సంజీవరెడ్డి, ఎర్రయాకుబ్‌రెడ్డి, డివిజన్‌లోని పలు మండలాల పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# హామీలను నెరవేర్చండి...

## -ముఖ్యమంత్రికి ఆర్టీసీ వరంగల్ రీజయన్ టీఎంయూ అధ్యక్షులు చోల్లేటి కిరణ్ విజ్ఞప్తి

ప్రభాతవార్త-బాలసముద్రం:



హామీలను నెరవేర్చండి అని ముఖ్యమంత్రికి ఆర్టీసీ వరంగల్ రీజయన్ టీఎంయూ అధ్యక్షులు చోల్లేటి కిరణ్ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన గౌరవ నీయులు శ్రీ రేవంత్ రెడ్డికి మరియు మంత్రులకు శుభా కాంక్షలు,తెలంగాణ ఆర్టీసీ కార్మికులు గత ప్రభుత్వంలో ఎన్నో కష్టాలు అనుభవించారు. కార్మికుల హక్కుల కోసం సుమారు 40 మంది అమరులైనారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారు. అయినా గత ప్రభుత్వం మమ్ములను అణగదొక్కి మా యూనియన్‌లను రద్దు చేయడం జరిగింది. అటువంటి దగుల్బాలజి ప్రభుత్వానికి వ్యతిరేకంగా యావత్ తెలంగాణ కార్మికులు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మా వంతు పాత్రను నిర్వహించాము. మీ పార్టీ మేనిఫెస్టోలో చేర్చిన మా హక్కులైనా 2017, 2021 రెండు పీఆర్సిలను మరియు వాటి బకాయిలను,సీసీఎస్ డబ్బులను, పిఎఫ్ డబ్బులను, ఎస్ఆర్‌బిఎస్, ఎస్బిటి డబ్బులను ప్రభుత్వం నుండి రిలీజ్ చేసి మాకు పిఆర్సి అమలు చేసి మాకు ఉద్యోగ భద్రత కల్పించి,యూనియన్లను పునరుద్ధరించి,కార్మికుల సంక్షేమం కోరుకోవాలని నూతన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# మంత్రి కొండా సురేఖను కలిసిన బీసీ కులాల రాష్ట్ర అధ్యక్షుడు

ప్రభాతవార్త- సుబేదారి:



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పాటు వరంగల్ తూర్పు ఎమ్మె ల్యేగా కొండా సురేఖ భారీ మెజా ర్టీతో విజయం సాధించి రేవంత్‌రెడ్డి క్యాబినెట్లో మంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో శుక్రవారం బీసీ కులాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్య క్షులు సీనియర్ పాత్రికేయుల సామిరెడ్డి అంజన్‌రావు హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని మంత్రి కొండా సురేఖ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి పూలబోకే, సాయిబాబా చిత్రపటాన్ని అందజేశారు.

# రామప్ప దేవాలయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకనుగుణంగా అభివృద్ధి చేయాలి

## సీతక్క ద్వారా రెవంత్‌రెడ్డికి వినతి పత్రం అందించిన రామప్ప పరిరక్షణ కమిటీ కన్వీనర్ రామ్మోహన్ రావు

ములుగు, నవంబర్ 8, ప్రభాతవార్త :

రామప్ప దేవాలయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి పరచాలని కోరుతూ ప్రజాదర్బార్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుక్రవారం రామప్ప పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఆకిరెడ్డి రామ్మోహన్ రావు అందజేయడం జరిగింది. నూతనంగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం మొట్ట మొదటగా జరిపిన ప్రజా దర్బార్ లో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన శిల్ప కళాఖండమైన రామప్ప గుడిని అన్ని రకాలు అభివృద్ధి చేయాలని సిఎం ప్రతినిధి అయిన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ



సీతక్కకు విజ్ఞాపన పత్రం రామప్ప పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఆకిరెడ్డి రామో మ్హన్ రావు అందజేయం జరిగింది. వీరితో పాటు పెరుక ప్రవీణ్ కుమార్, శంకర్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రావు మాట్లాడుతూ ప్రపంచ వారసత్వ గుర్తింపు పొంది రెండు సంవత్సరాలు గడిచినా రామప్ప గుడిని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని దీనితో దక్కిన గుర్తింపు కోల్పోయే ప్రమాదముందని ఆవేదన వెలిబుచ్చారు. రామప్ప కట్టడాల చుట్టూ 50 కి.మీ పరిధిలోని బఫర్ జోన్ గా ప్రకటించాలని, సింగరేణి కంపెనీ ఓపెన్ కాస్టు మైనింగ్ ను అనుమతించరాదనీ అన్నారు. రామప్ప దేవాలయాలను జీర్ణోద్ధరణ చేయాలని, విదేశీ యాత్రికులు చేరుకోవడానికి అనుకూలంగా మినీ ఏయిర్ పోర్ట్ ను ఏరా ్పటు ఏయించాలని, రామప్ప చెరువు కట్టను 200 ఫీట్ల వెడల్పు చేయించి సుందరీకరణ చర్యలు చేపట్టాలని, రామప్ప ఐలాండ్‌కు రోప్ వే నిర్మించాలని, దేవస్థానం లో ఉన్న పాలంపేట గ్రామస్థులు వ్యాపారాలు చేసుకోవడానికి షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్వహించాలని, జీవ వైవిధ్య పరిరక్షణ ప్రాంతానికి ప్రత్యేక నిధులు కేటాయించి పరిరక్షించాలని, పాలంపేట గ్రామంలో ఉన్న నిరుద్యోగులందరికీ రామప్ప ప్రాంతంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పనకు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు.

# విఆర్ఎలను ప్రభుత్వం ఆదుకోవాలి

కేసముద్రం, డిసెంబర్ 8, ప్రభాతవార్త

నాలుగు మాసాలుగా వేతనాలు లేకుండా విధులు నిర్వహిస్తున్న విఆర్ఎలను ప్రభుత్వం ఆదుకోవాలని విఆర్ఎల జిల్లా జెఏసి మాజీ చైర్మన్ బెజ్జం భరత్‌కుమార్, సెక్రెటరీ జనరల్ శ్రీనివాస్‌లు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు గురువారం హైదరాబాద్‌లోని జ్యోతిరావుపూలే ప్రజా భవన్‌లో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు. వేతనాలు లేక కుటుంబ పోషణ భారమై అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలిపారు. తమ సమ్మెకాలపు 80 రోజుల వేతనాలను కూడా ఇచ్చి విఆర్ఎల కుటుంబాలను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేసారు.

# సింగరేణిలో మార్పు రావాలంటే ఏఐటియుసిని గెలిపించాలి

*భూపాలపల్లి, డిసెంబర్08, ప్రభాతవార్త*

సింగరేణిలో మార్పు రావాలంటే ఈనెల 27న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటియుసిని గెలిపించాలని కార్మికులను సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గని ఆవరణలో శుక్రవారం ఫిట్ సెక్రటరీ మాటేటీ శ్రీనివాస్ అద్యక్షతన జరిగిన గేట్ మీటింగ్‌లో మోటపలుకుల రమేష్ మాట్లాడారు. గతంలో ఎన్నికైన టీబీజీకేఎస్ కార్మికుల సమస్యలను పరిష్కరించటంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. టీబీజీకేఎస్ గుర్తింపు సంఘంగా కొనసాగిన సమయంలో స్ట్రక్చర్, సేఫ్టీ కమిటీ



సమావేశాలను సైతం నిర్వహించకపోవటంతో పాటు రాజకీయ జోక్యం పెరిగిందని అన్నారు. గతంలో ఏ రాజకీయ పార్టీలు సైతం సింగరేణిలో పెత్తనం చెలాయించలేదని, అధికారంలో ఉన్న సంఘం కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా కేవలం పైరవీలకు పరమితం అయిందని ఆరోపించారు. సింగరేణి యాజమాన్యంకు తెలంగాణ ప్రభుత్వం బకాయి పడిన 29 వేల కోట్లు రాబట్టాలంటే ఏఐటియుసితో సాధ్య పడుతుందని అన్నారు. సింగరేణి మనుగడ సాధించా లన్నా, నూతన గనులు ప్రారంబి ంచాలన్నా, రాజకీయ జోక్యం పోవాలన్నా, కార్మికుల హక్కులు కాపాడాలన్నా ఏఐటియుసికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు మాతంగి రాంచందర్, గంగవరపు శ్రీనివాస్, విజేందర్, నూకల చంద్రమౌళి, తోట రాంచందర్, రవికుమార్, రాజమహ్మద్, పెద్దబోయిన నారాయణ, చేరాలు, హైమద్‌ఖాన్, బొగా సాంబశివరావు, చిప్ప నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

*గార్ల, డిసెంబర్8 ప్రభాతవార్త:*

మిచౌంగ్ తుఫాన్ కారణంగా గత మూడు రోజులుగా ఈదురు గాలులతో కురుస్తున్న వర్షాలకు మండలంలో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 50వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక మంగపతిరావు భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మండల కార్యదర్శివర్గ సభ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వేల రూపాయలు పెట్టుబడిగా పెట్టి పండించిన పంటలు మిర్చి, వరి, ప్రత్తి నోటికి అందే సమయంలో తుఫాన్ కాస్తా ముంచి నోటికందకుండా చేసి రైతును భారిగా నష్టపరిచిందని ఆవేధన వ్యక్తం చేశారు. సంబందిత అధికారులతో క్షేత్రస్థాయిలో సందర్శించి పంటనష్టాన్ని అంచనా వేయించి నష్టపరిహారం చెల్లించి రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. తడిచిన ధాన్యం, మిర్చి, ప్రత్తి,పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో




ప్రజా స్వామ్య ప్రభుత్వం చేయడం అభినంద నీయమని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పక అమలు చేయాలని అకాంక్షించారు. గడ్డిపాటి రాజారావు అద్యక్షతన సమావేశంలో పార్టిజిల్లానాయకులు భూక్య హరినాయక్, మండల కార్యదర్శివర్గ సభ్యులు వంగూరి పెద్దవెంకటేశ్వర్లు, అలువాల సత్యవతి, నాగమణి, ఇమ్మడి గోవిందు, తదితరులున్నారు.

# భక్తిశ్రద్దలతో శివుడికి మహరుద్రాభిషేకం

*గార్ల, డిసెంబర్8 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని బ్రహ్మసూత్రం ఉన్న శ్రీభవాని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు నంగునూరి ప్రవీణ కుమార్ శర్మ శివుడికి భక్తిశ్రద్దలతో భక్తులతో 108 జలబిందెలతో మహరుద్రాభిషేకం నిర్వహించారు. కార్తిక మాసోత్స వాలలో భాగంగా శుక్రవారం ఏకాదశి సందర్భంగా ఆలయంలో తెల్లవారు జాము నుండియే గోత్రనామార్చన, స్వామివారికి, అమ్మ వారలకు, దేవాతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేదమంత్రోత్స రణాలతో భక్తులతో ఆలయ ఆవరణంలోని కోనేటిలో 108బిందెలతో గంగా జలాన్ని తెప్పించి




శ్రీభవాని సమేత రామలింగేశ్వర స్వామి, అమ్మవారలకు, ఆలయంలోని అన్ని దేవతామూర్తులకు జలాభిషేకం నిర్వహించారు. అనంతరం పూలమాలలతో ఘనంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం మహిళా భక్తులు అమ్మవారికి పసుపుకుంకుమలు, పూలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసి తీరొక్క రంగురంగుల గాజులతో అమ్మవారికి వైభవంగా అలంకరణ చేశారు. రోగ, భాధపీడల నుండి రక్షించి కుటుంబాలను ఆరోగ్యంగా, సంతోషంగా ఉండేలా కనుచూపు మేరలో భక్తులను కాపాడాలని భక్తులు ఈసందర్భంగా కోరుకొని తీర్థప్రసా దాలు తీసుకొని దేవుడికృపకు ప్రాప్తులైనారు.

# కౌటాల మహా జాతరను విజయవంతం చేయండి

**-మేదరి సంఘం జిల్లా అధ్యక్షులు గైని రమేష్**

**-జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది పృథ్వీ**

*భూపాలపల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త*

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలో రేపు జరిగే కౌటాల మహజాతరను విజయవంతం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేదరి (మహేంద్ర) సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యర్శులు గైని రమేష్, పెద్ది ఫృథ్వీలు పిలుపునిచ్చారు. ఈమేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మేదరి సంఘం ప్రతినిధులతో కలిసి జాతరకు సంబంధించిన ప్రతులను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..మేదరి కులస్థుల ఆరాధ్య దైవాలైన స్వయంభూ శ్రీ కేతేశ్వర స్వామి, కంకాలమ్మ అమ్మవార్ల జాతరకు జిల్లా నలుమూలాల నుండి మేదరి కులస్థులు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. జాతరకు హాజరై స్వామి వారి, అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని కోరారు. అనాధిగా ఏండ్ల తరబడి సాగుతున్న కౌటాల జాతర ప్రతి సంవత్సరం అభివృద్ధి అవుతుందని, గుట్టపై వెలసిన దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి కోరిన కోర్కెలు నెరవేరాలని తమ మొక్కులను చెల్లించుకోవడం భక్తులకు పరిపాటిగా మారిందని అన్నారు.. తెలంగాణ రాష్ట్రం నుండే గాక ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహరాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ తదితర ప్రాంతాల నుండి భక్తులు తరలి వస్తుంటారని తెలిపారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గైని రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది పృథ్వీ, జిల్లా గౌరవ



అధ్యక్షులు రేపాల లక్ష్మయ్య, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలువేరు శ్రీధర్, మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాల వెంకటమ్మ, కాటారం, గణపురం మండలాల అధ్యక్షులు పాడి రాజయ్య, చంద ప్రసాద్, గణపురం మండల గౌరవ అధ్యక్షులు కూచనపల్లి రాజయ్య, భూపాలపల్లి, గణపురం మండలాల ప్రధాన కార్యదర్శులు మస్న సంపత్, కూచనపల్లి శ్రీధర్, పట్వారి శేఖర్‌బాబు, షేర్ల రమేష్, ఏకుల సారయ్య, మహిళా నాయకురాలు మస్న జయలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ వార్త

# మాజీమంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన గందె కల్పన నవీన్

*పోచమ్మ మైదాన్, డిసెంబర్ 08, ప్రభాతవార్త*



వరంగల్ తూర్పు నియోజకవర్గం 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ శుక్రవారం హైదరాబాద్‌లోని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు నివాసంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పుషగుచ్ఛం అదించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేట నుంచి బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిచిన హరీష్ రావుకు ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వరంగల్ తూర్పు నియోజకవర్గం 28వ డివిజన్‌లోని సమస్యలు పలు కీలక అంశాలపై చర్చించడం జరిగిందన్నారు. కార్పొరేటర్‌తో పాటు తెలంగాణఉద్యమ నేత నీలం రాజ్‌కిశోర్, డివిజన్ ముఖ్య నాయకులు డి.సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# యావత్ మానవాళికి క్రీడలు ఎంతో అవసరం

**- తెలంగాణ ఖోఖో సంఘం అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి**

*ప్రభాతవార్త- సుబేదారి:*



క్రీడలు యావత్ మానవళికి ఎంతో అవసరమని తద్వారా శారీరక దారుడ్యంతో పాటు మానసిక ఉల్లాసం పెంపొందుతుందని తెలంగాణ ఖోఖో సంఘం అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి అన్నారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా నందిపేట్ నందు జరుగుతున్న 42వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలబాలికల ఖోఖో పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ క్రీడలు యావత్ మానవళికి ఎంతో అవసరమని, సర్వరోగ నివారిని అన్నారు. క్రీడలు శరీరక, మానసిక ధృడత్వాన్ని పెంపొంది స్తాయని, ప్రస్తుత ఆధునిక యుగంలో విద్యార్థులు అందరు కూడా కేవలం మొబైల్ ఫోన్లో మాత్రమే ఆడుతున్నారు. దానివల్ల శారీరక రుగ్మతలు పెరుగుతున్నాయి తప్ప వాటి వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి వారి పిల్లలను క్రీడలలో ప్రోత్సహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా పరిషతన చైర్మన్ విట్టల్, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ తెలంగాణకు ఖోఖో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి, జిల్లా ఖోఖో సంఘం అధ్యక్ష కార్యదర్శులు, భూమారెడ్డి, అతికులా, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు, రాష్ట్ర ఖోఖో సంఘం బాధ్యులు, జిల్లా సంఘం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తుడుందెబ్బ ములుగు జిల్లా నూతన జిల్లా అధ్యక్షుడిగా కుర్సం రవి దొర

*ఏటూరునాగారం రూరల్,ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో గిరిజన భవన్‌లో ఆదివాసీ హక్కులు పోరాట సమితి, తుడుందెబ్బ అనుబంధ సంఘం ఆదివాసీ ఉద్యోగుల సంఘ(తుడుందెబ్బ) నూతన అధ్యక్షులుగా కుర్సం రవి దొరని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివాసీ ఉద్యోగుల సంఘం ములుగు జిల్లాలో 5వ షెడ్యూల్ భూభాగంలో ఉన్న అన్ని ప్రభుత్వ, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్‌లో పని చేసే ఆదివాసీ ఉద్యోగుల సమస్యలపై పనిచేస్తుందని, ఏజెన్సీ ప్రాంతంలో పనిచేసే అన్ని శాఖల ఉద్యోగుల సమస్యలుపై ఎప్పటికి అప్పుడు స్పందించి, ఉద్యోగుల సమస్యల సాధనకై ఆదివాసీ ఉద్యోగుల సంఘం, తుడుందెబ్బ పని చేస్తుందని, నూతన ములుగు జిల్లా కమిటీ అధ్యక్షులు కుర్సం రవి దొరకీ తుడెందెబ్బ, విద్యార్థి, మహిళా, ఏటీఎఫ్ సంఘాల నాయకులు తదితరులు అభినందనలు తెలిపారు.

# పాఠశాల సముదాయ సమావేశాన్ని సందర్శించిన డీఈవో

**పాలకుర్తి, డిసెంబరు 8 ప్రభాతవార్త :** మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి అధ్యక్షతన నిర్వహిస్తున్న భౌతికశాస్త్ర పాఠశాల సముదాయ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము హాజరయ్యారు. ఈసందర్భంగా డీఈవో రాము మాట్లాడుతూ సైన్స్ పట్ల ప్రతి విద్యార్థి అవగాహన కలిగేవిధంగా ఉపాధ్యాయులు ప్రోత్స హించాలని, పాఠశాలలో ఉన్న సైన్స్ ప్రయోగశాలను ఉపయోగించి విద్యార్థులకు బోధించడం వల్ల సులువుగా అర్థం చేసుకోగలుగుతారని తెలిపారు. ఉన్నత పాఠశాలకు అందించిన




ఐఎఫ్‌బీ డిజిటల్ బోర్డుల ద్వారా బోధన సులువుగా ప్రత్యక్షంగా అర్థం చేసుకునేవిధంగా విద్యార్థులకు బోధన ఉంటుందని, ప్రతీ సామాన్యశాస్త్ర ఉపాధ్యాయుడు దీనిని ఉపయోగించి విద్యార్థులకు అవగాహన కల్పించాలని, ప్రతీ విద్యార్థి సాంకేతికను పొందే విధంగా సైన్స్ ఉపాధ్యాయులే ప్రోత్సహించాలని తెలిపారు. సైన్స్‌లో వచ్చే నూతన పదాలను గుర్తించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి పోతుగంటి నర్సయ్య, సామాన్యశాస్త్ర ఉపాధ్యాయుడు అశోక్‌కుమార్, సామాన్యశాస్త్రం బోధన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఇలాంటి సమావేశాల నిర్వహణ వల్ల ప్రతీ ఉపాధ్యాయునికి తెలువని కొత్త విషయాలను తెలుసుకునే విధంగా అవగాహన కలుగుతుందని సామాన్యశాస్త్ర ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.

# మహిళలకు ఉచిత బస్సుప్రయాణ సౌకర్యం హర్షణీయం

**బచ్చన్నపేట, డిసెంబరు 8 ప్రభాతవార్త :** ఎన్నికలముందు కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొదటి సంతకం ఆరు గ్యారంటీలపై సీఎం రేవంత్‌రెడ్డి తొలిసంతకం చేశారని, అందులో భాగంగానే ఈనెల 9న ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా తెలంగాణ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతోపాటు ఆరోగ్యశ్రీని ఐదు లక్షల నుంచి పదిలక్షలు పెంచడం హర్షణీయం అని బచ్చన్నపేట కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు ఎంపీటీసీ నల్లగోని పుష్ప బాలకిషన్‌గౌడ్ అన్నారు. ఈమేరకు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని సీఎం రేవంత్‌రెడ్డి ఆరుగ్యారంటీలలో భాగంగా రెండు గ్యారంటీలు అమలు చేశారని, ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని వారు తెలిపారు. మరో నాలుగు గ్యారంటీలను సీఎం రేవంత్‌రెడ్డి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని వారన్నారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్నివర్గాల ప్రజలు నానా ఇబ్బందులకు గురయ్యారని కాంగ్రెస్‌ప్రభుత్వం వచ్చిన మరుక్షణంలోనే ఇచ్చిన హామీలలో రెండు హామీలు నెరవేర్చడం కాంగ్రెస్‌పార్టీకి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్‌పార్టీని



ఆదరించి ఆశీర్వదించి ప్రభుత్వ ఏర్పాటుకు కృషిచేసిన తెలంగాణ ప్రజలందరికి కృతజ్ఞతలు తెలియచేశారు.

# ప్రగతిభవన్‌ను ప్రజాభవన్‌గా మార్చడం అభినందనీయం

### - బీసీ సంక్షేమసంఘం పట్టణ అధ్యక్షుడు సిద్ధం శివకుమార్

**జనగామ టౌన్, డిసెంబరు 8 ప్రభాతవార్త :** ప్రగతిభవన్‌ను ప్రజాభవన్‌గా మార్చడం అభినందనీయం అని బీసీ సంక్షేమసంఘం జనగామ పట్టణ అధ్యక్షుడు సిద్ధం శివకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రేవంత్‌రెడ్డికి బీసీ సంక్షేమ సంఘం జనగామ పట్టణ అధ్యక్షుడిగా శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం శివకుమార్ మాట్లాడుతూ ప్రగతి భవన్‌కు మహాత్మా జ్యోతిబాపూలే పేరు పెట్టడాన్ని స్వాగతిస్తున్నామని, రాష్ట్రంలోని ప్రజల అభివృద్ధికి మహాత్మా జ్యోతి బాపూలే భవన్ వేదిక కావాలని కోరకుంటు న్నామన్నారు. అనేకమార్లు బీసీ ఉద్యమాలలో రేవంత్‌రెడ్డికి బీసీ సమ స్యలపట్ల పూర్తి అవ గాహన ఉందని, త్వర లోనే రాష్ట్రంలోని వెనుక బడిన తరగతుల సామాజికవర్గం ఎదుర్కొంటున్న సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మంత్రి కోమటిరెడ్డిని కలిసిన జనగామ కాంగ్రెస్‌నాయకులు



**జనగామ, డిసెంబరు 8 ప్రభాతవార్త :** నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు జనగామ మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం వేమళ్ల సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వంలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన శుభసందర్భంగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని జనగామకు చెందిన నియోజకవర్గ అధికార ప్రతినిధి రంగరాజు ప్రవీణ్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు మినుకూరి మహేందర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ బత్తిని శ్రీశైలం తదితరులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియచేసినట్లు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకవెళ్లుతుందన్నారు. సోనియా, రాహుల్ ప్రవేశ పెట్టిన ఆరు సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేవిధంగా కృషి చేస్తామని, జనగామ జిల్లాను అభివృద్ధి పథంలో ఉండేవిధంగా కృషిచేస్తామని వారు తెలిపారు.

## ఘనంగా దివ్యాంగుల దినోత్సవం



**పాలకుర్తి, డిసెంబరు 8 ప్రభాతవార్త :** పాలకుర్తి మండలకేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని బీఆర్ఎస్‌పార్టీ మండల కార్యాలయంలో దివ్యాంగుల వేడుకలు చేశారు. ఈ దినోత్సవంలో పాల్గొన్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ కేక్ కట్‌చేసి దివ్యాంగులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో తమ హక్కుల సాధనకు దివ్యాంగులుజరిపే పోరాటాలకు బీఆర్ఎస్ పార్టీ తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పాము శ్రీనివాస్, మల్లంపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు పోశాల వెంకన్న, దయన్న దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రావుల సత్యనారాయణ, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మంద ఎల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు దిండిగాల వెంకన్న, మండల అధ్యక్షుడు మద్దికుంట్ల స్వామి, మండల ఉపాధ్యక్షుడు గుమ్మడిరాజుల మధు, నాయకులు కునుసోతు రెడ్యానాయక్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జిలుకర శ్రీనివాస్, చిట్యాల సంధ్యారాణి, గాదరి శోభ, శివరాత్రి స్వర్ణ, గండికోట రాజు, నారగోని యాకయ్య, శివరాత్రి వెంకటేశ్, పెంకటోజు కుమారస్వామి పాల్గొన్నారు.

# జనగామ వార్త



## కడియం శ్రీహరి అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు



**రఘునాథపల్లి, డిసెంబరు 7 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన కడియం శ్రీహరి కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు అని కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జగదీష్‌చందర్‌రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్సార్ గార్డెన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన శుభసందర్భంగా మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలియచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కడియం శ్రీహరిపై మండిపడ్డారు. రాజ్యాంగబద్ధంగా ఎమ్మెల్యే అయ్యావన్న సంగతి మరిచి నోటికి వచ్చిన విధంగా కడియం మాట్లాడడం సరికాదన్నారు. ప్రజలకు ప్రజాస్వామ్య బద్ధంగా పాలన అందించడమే కాంగ్రెస్‌పార్టీ లక్ష్యం అని, కడయిం శ్రీహరిలా వెన్నుపోటురాజకీయాలు చేస్తూ పూటకో పార్టీ మారే శ్రీహరి ఇలా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు చేర్చుకున్న నీచ సంస్కృతికి తెరలేపించి కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. అయినా కూడా తాము ఏనాడు బీఆర్ఎస్ ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నం చేయలేదన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీపట్ల నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు. ఎమ్మెల్యే రాజయ్య అధికారంలో ఉన్నప్పుడు దళితులను వంచించే విధంగా ప్రనభుత్వం అందిస్తున్న దళితబంధు పథకం విషయంలో లబ్ధిదారుల వద్ద డబ్బులు వసూలు చేశాడని కడియం శ్రీహరి ఆరోపించారని, మరిప్పుడు లబ్ధిదారుల దగ్గర తీసుకన్ను డబ్బులను వెంటనే వారికి ఇచేనచలా చేసి తన నిజాయితీని చాటుకోవాలని కడియంకు సూచించారు. బీఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో విసిగిపోయిన ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటినుంచే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. స్థానికసంస్థల ఎన్నికల్లో సర్పంచ్‌లను ఎంపీటీసీలను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుని కాంగ్రెస్ పార్టీ సత్తా ఎంతో చూపిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల వరలక్ష్మి, నరేందర్, జిల్లా నాయకులు మాసన్‌పల్లి లింగాజీ, గాదె మహేందర్‌రెడ్డి, మినుముల యాదవరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్, అధికార ప్రతినిధి జీడికంటి రాజ్‌కుమార్, నియోజకవర్గ నాయకులు మందరమేష్, నీలం యువరాజ్, మండల నాయకులు తోటకూరి రమేష్, గుగులోతు కొంరెల్లి, గంగసాని అరవింద్‌రెడ్డి, అంజిరెడ్డి, సర్పంచ్ ముప్పిడి శ్రీధర్‌గౌడ్, ఎంపీటీసీలు పేర్నె ఉషారవి, రచ్చ సోమనాథ్ పాల్గొన్నారు.

## శ్రీ చండిక అమ్మవారికి బంగారు పుస్తెలు సమర్పణ



**పాలకుర్తి, డిసెంబరు 8 ప్రభాతవార్త :** పాలకుర్తి మండలకేంద్రంలో శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో చండికా అమ్మవారికి సుమారు 14గ్రాముల బంగారు పుస్తెలను ఆలయ ఉప ప్రధానార్చకులు దేవగిరి లక్ష్మన్న కుటుంబ సభ్యులు సమర్పించినట్లు ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న తెలిపారు. శ్రీ చండీ అమ్మవారికి సమర్పించిన బంగారు పుస్తెలు విలువ సుమారు రూ.82వేల విలువ ఉంటుందన్నారు. శ్రీసూక్త విధానేనా పూజచేసి అమ్మవారికి అలంకరించినట్లు ఈవో భాగం లక్ష్మీప్రసన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు పీఈటీ మోహియుద్దీన్ ఎంపిక



కోనరావుపేట,ప్రభాతవార్త

రాష్ట్ర స్థాయి జూనియర్ ఖోఖో పోటీలకు పీఈటీ మోహియుద్దీన్ ఎంపికై య్యారు. కోనరావుపేట మం డలం ధర్మారం పాఠశాలకు చెందిన పీఈటీ మోహియుద్దీన్ రాష్ట్ర స్థాయి జూనియర్ ఖోఖో పోటీలకు టెక్నికల్ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. నిజామా బాద్ జిల్లా నందిపేట్‌లో ఈ నెల 8 నుంచి 10 వరకు జరిగే పోటీలలో ఆఫీసర్‌గా సేవలందించనున్నారు. తన ఎంపిక పట్ల ఎంపీపీ చంద్రయ్యగౌడ్, సర్పంచ్ గున్నాల అరుణ, హెచ్ఎం మురళినాయక్,ఎస్ఎంసీ చైర్మన్ వంగ మాధవిలు హర్షం వ్యక్తం చేశారు.

## బెహరాన్‌లో బావుసాయిపేట వాసి మృతి

**-నిర్మాణం పనులు చేస్తుండగా ప్రమాదం**

**-వలస వెళ్లిన నెలకే మృత్యువాత**

**-బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని వేడుకోలు**



కోనరావుపేట,ప్రభాతవార్త

ఉన్న ఊళ్లో ఉపాధి దొరకపోవ డంతో,కుటుంబ పోషణ కోసం గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన యువకుడు నిర్మాణం పనులు చేస్తున్న సమయంలో ప్రమాదం సంభవించి, అక్కడిక్కడే మృతి చెందిన ఘటన కోనరావుపేట మండలం బావు సాయిపేటలో చోటు చేసుకుంది. స్థానికులు,కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బొడ్డు బాబు(24)అనే యువకుడు బెహరాన్‌లో మృతి చెందాడు. బొడ్డు లచ్చవ్వ-రాజనర్సయ్యలకు చెందిన బాబు గ్రామంలో కూలీ పనులు చేస్తుండేవాడు. వచ్చిన కూలీ పైసలు కుటుంబ పోషణకు సరిపోకపోవడంతో అప్పులు చేసి,గత నెల 11న బెహరాన్ దేశం వలస వెళ్లాడు. రోజు మాదిరిగానే గురువారం కంపెనీలో పైప్‌లైన్ పని చేస్తుండగా, ప్రమాదవశాత్తు పుటింగ్ కూలి మృతి చెందినట్లు తోటి కార్మికులు కుటుంబ సభ్యులకు ఫోన్‌లో సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. బాబుకు భార్య శిరీష్,కుమారుడు నిహాన్‌లు ఉన్నారు.బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, బాబు మృతదేహాన్ని స్వగ్రామం తీసుకవచ్చేలా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మంత్రి శ్రీధర్‌బాబులు చొరవ చూపాలని ఎంపీటీసీ యాస్మిన్ పాషా, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఫిరోజ్ పాషాలు కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఎండపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి విద్యుత్ విభాగం పరిధిలోని గ్రామాలకు శనివారం నిర్వహణ పనుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ బండి సమ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు.గుల్లకోట,కొత్తపేట 33/11 విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలోని గుల్లకోట,వర్లపల్లి,కొండాపూర్,కొత్తపేట,పడ్కల్,అంబారిపేట గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ సమ్మయ్య విజ్ఞప్తి చేశారు.

## రెండవ సారి ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన ఝాన్సీ

*హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 8:*



ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శిగా అనుముల మండలం శ్రీనాథపురం గ్రామానికి చెందిన చింతకాయల ఝాన్సీ రెండవ సారి ఎన్ని కయ్యారు. ఈనెల 7 నుంచి 10వ తేదీ వరకు ఢిల్లీలో 69వ జాతీయ మహాసభలు నిర్వహిస్తుండగా 42వ రాష్ట్ర మహాసభలలో రెండవ సారి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్రానికి మొదటి సారిగా మహిళా రాష్ట్ర కార్యదర్శిగా ఝాన్సీ ఎన్నిక కావడం విశేషం. సంవత్సరాల కాలంగా ఝాన్సీ విద్యారంగ, నిరుద్యోగ సమస్యలపై పోరాడుతూ ఏబీవీపీ చేపట్టిన అనేక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటుంది. దీంతో అమెను మరోసారి రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద విద్యార్థి సంస్థ అయిన ఏబీవీపీలో పని చేయడం గర్వంగా ఉందని తెలంగాణ రాష్ట్రానికి మొట్టమొదటి సారిగా మహిళను రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం ఈరాష్ట్ర గొప్ప విశిష్టత అని గర్వపడుతున్నట్లు తెలిపారు. తన నియామకానికి సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## కెసిఆర్‌ను పరామర్శించిన జానా

*హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 8:*



మాజీ సీఎం కేసీఆర్‌ను హైదరాబాద్‌లోని యశోద్ ఆస్పత్రిలో శుక్రవారం మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి దంపతులు, నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డిలు పరామర్శించారు. అంతకు ముందు జానారెడ్డి పరీక్షల నిమిత్తం అదే అస్పత్రికి వెళ్లగా అదే అస్పత్రిలో కేసీఆర్ ఉన్నాడని సమాచారం తెలుసుకొని వారిని పరామర్శించారు. ఈసందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ మాజీ సీఎమ్ కేసీఆర్ త్వరగా కోల్కొని ప్రజాజీవితంలోకి రావాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## దళిత మహిళను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**చిట్యాల, డిసెంబర్ 08, ప్రభాతవార్త:** నల్లగొండ మండలంలోని వెలుగుపల్లి గ్రామానికి చెందిన దళిత మహిళను దారుణంగా చున్నితో ఉరిపెట్టి రాళ్ళతో కొట్టి చంపిన వహీదును, మరికొంతమందిని కఠినంగా శిక్షించాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఎంఎస్ఎఫ్ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చేకూరి గణేష్ మాదిగ డిమాండ్ చేశారు. దోషుల ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని నిందితులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, మంజుల కుటుంబానికి రూ.20లక్షల ఎక్స్‌గ్రేషియాతోపాటు ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్ర స్థాయి క్రీడ మేళాకు సర్వం సిద్ధం

రాజాపేట ప్రభాతవార్త:

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ 9వ రాష్ట్ర స్థాయి క్రీడలు బాలుర విభాగంలో నేటి నుండి 12 వరకు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల రాజాపేట నందు నిర్వహించబడుతుందని, ఈ పోటీల్లో తెలంగాణ రాష్ట్రంలోని ఏడు జోన్లకు సంబంధించిన 1171 మంది విద్యార్థులు ఏడు విభాగాలలో అనగా కబడ్డీ, వాలీబాల్, పుట్ బాల్, బాల్ బ్యాడ్మింటన్, టెన్నికైట్, క్యారమ్స్, చెస్ క్రీడలలో నిర్వహింపబడుతుందని, ఈ క్రీడలకు సంబంధించి వివిధ కమిటీలను ఏర్పాటు చేసి ఆ కమిటీ సభ్యులకు బాధ్యతలను అప్పగించడం జరిగిందని, ఈ క్రీడల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేయబడినవని యాదాద్రి ఆర్‌సీఓ, క్రీడల ఓవరల్ ఇంచార్జ్ ఎన్.రజిని ఒక ప్రకటనలో తెలిపారు.



## ఆడపిల్లలను రక్షించుకుందాం...సృష్టి కాపాడుదాం..



**-బేటి బచావో- బేటి పడావోపై గుడిపల్లి సెక్టార్లలో అవగాహన సదస్సు**

**-ఐసిడిఎస్ సూపర్ వైజర్స్ మంజుల**

*పెద్దఅడిశర్లపల్లి,డిసెంబర్08,ప్రభాతవార్త:*

సమాజంలోని ఆడపిల్లలను,మహిళలను సంరక్షణ చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉన్నదని గుడిపల్లి సెక్టారు సూపర్ వైజర్ కె,మంజుల అన్నారు,శుక్రవారం నాడు మండలంలోని గుడిపల్లి సెక్టార్లలోని సురేపల్లి,రాయనపాలెం ,ఘనిపల్లి, కేశంనేనిపల్లి, రోళ్లకల్, మదాపురం, ఘటెనెమలిపురం గ్రామలలోని అంగన్‌వాడి టీచర్స్‌కు, తల్లిదండ్రులకు,ఆశా కార్యకర్తలకు బేటి బచావో- బేటి పడావోపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ అధికారి కె.మంజుల మాట్లాడుతూ సమాజంలో బాలికల సంరక్షణ కోరకు ఉన్న చట్టాలు,హక్కులపైన వారికి అవగాహణ కల్పించారు.మహిళలు అన్నిరంగాల్లో పోటీ పడటంతో పాటు ముందంజలో ఉండాలని అన్నారు.గ్రామాలలోని తల్లిదండ్రులు పిల్లలకు చిన్నతనంలో పెళ్లిళ్ల చేయడం వలన వచ్చే అనార్ధాలు గురించి తెలియ చేయాలని ఆమె తెలిపారు,యుక్త వయస్సు వచ్చిన తరువాతే బాలికలకు పెళ్లిళ్ల చేయాలన్నారు.మహిళలు అన్ని రంగాలల్లో ముందుండాలని సూచించారు,అమ్మాయిలు,అబ్బాయిల కంటే దేనిలో తక్కువ కాదని ఇద్దరు సమానం అని గ్రామలలోని తల్లి దండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు,ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ లక్ష్మి,ఆయా పెద్దులమ్మ తదితరులు పాల్గొన్నా న్నరు.

## శ్రీధర్‌ను పరామర్శించిన మేడి హరికృష్ణ

*చిట్యాల రూరల్,డిసెంబర్ 08, ప్రభాతవార్త*



చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన యువకుడు ఒర్సు శ్రీధర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి నల్లగొండలోని ఓ ప్రైవేట్ ఆసు పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న జిల్లా యువజన సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ శుక్రవారం ఆసుపత్రికి వెళ్ళి బాధితుడిని పరామర్శించారు.ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సలహాలతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## వైభవంగా కనకదుర్గా దేవి విగ్రహ ప్రతిష్ట

*నాగార్జునసాగర్, డిసెంబర్ 08, ప్రభాతవార్త:*

నాగార్జునసాగర్ సమీపంలోని శ్రీ వరసిద్ది వినాయక దేవాలయంలో శుక్రవారం నాడు కనకదుర్గాదేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. గత మూడు రోజుల నుండి ప్రత్యేక పూజలతో చండీ హోమము రుద్రాభిషేకము నిర్వహిస్తున్న ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం నాడు ముగిసింది. ఆలయ పూజారి నిర్వాహకులు జగన్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో నెల్లికలు గ్రామానికి చెందిన గానాతల కోటిరెడ్డి, రాంబాయమ్మ, దంపతులు, అసిస్టెంట్ ప్రొఫెసర్ దామోదర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎంతో ప్రత్యేక కలిగిన వరిసిద్ది వినాయక దేవాలయాన్ని సందర్శించి కనకదుర్గాదేవి కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు భక్తులను కోరారు.

# ఆరు గ్యారెంటీలు పక్కగా అమలు చేస్తాం

రాయికల్, ప్రభాతవార్త



జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ చింతించకండి.. రంది పడకండి... కాంగ్రెస్ పార్టీ అధికారం స్వీకరించే సమయంలోనే కంగారుపి ప్రెస్‌మీట్ పెట్టడం మీ విజ్ఞతకే వదిలేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మ్యాకల రమేష్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరు గ్యారెంటీల అమలు ఫైల్‌పై సంతకం చేశారని, త్వరలోనే పథకాలు అమలు అవుతాయన్నారు. రాయికల్ చరిత్రలో అనే దశాలుగా గ్రామ గ్రామాన ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ కాలంలో అత్యధిక ఇండ్లు కట్టించామని, గతంలోమాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు హయంలో కూడా బీసీ కాలనీ ఇందిరమ్మ ఇండ్ల కట్టించి ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దళితబంధు, గృహలక్ష్మీ, ఉద్యోగాలు ఇవ్వకుండా ప్రజలను మోసం చేశారని గుర్తుంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ ఎద్దండి భూమారెడ్డి, నాయకులు ఎద్దంటి దివాకర్, కొయ్యాడి మహిపాల్, గుర్రం మహేందర్, రవీందర్‌రెడ్డి, బాపురపునర్సయ్య, మామిడిపల్లి రమేష్, ఆంజనేయులు, నర్సయ్య, సతీష్, సాగర్, ఖలీల్, లక్ష్మీనారాయణ, అశోక్, కిరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన జువ్వాడి

కోరుట్ల, ప్రభాతవార్త



బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా నియమితులైన పొన్నం ప్రభాకర్‌ను కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న ఉచిత బస్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలన్నారు. తెలంగాణ తల్లి సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలు మీద సీయం రేవంత్‌రెడ్డి మొదటి సంతకం చేయడం చారిత్రక ఘట్టమన్నారు. డిసెంబర్ 9సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పథకం అట్టహాసంగా ప్రారంభిస్తుందని, 10లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద మెరుగైన ఆరోగ్య సేవలను ప్రభుత్వం ప్రారంభం చేస్తుందని, ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలో రెండవ శనివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు కల్లూర్‌రోడ్‌లోని మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు. మండలంలోని పైడిమడుగు సబ్ స్టేషన్ పరిధిలో గల పైడిమడుగు, జోగిన్‌పల్లి, సర్వరాజ్‌పూర్ గ్రామాలకు మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు సరఫరా నిలిపివేయబడుతుందన్నారు.

## శ్రీధర్‌బాబు కు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ మోయిన్ పాషా

రామగిరి-ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన దుద్దిళ్ల శ్రీధర్ బాబును హైద రాబాద్‌లోని టూరిజం హోటల్ ది ప్లాజాలో కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభా కాంక్షలు తెలిపిన లొంక కేసారం సర్పంచ్ ఎండి. మంజూర్ తనయుడు డాక్టర్ ఎండి. మోయిన్ పాషా.వారి వెంట డాక్టర్ ఇద్రిస్ ఆర్థోపెడిక్ సర్జన్,బోయిని వంశి,నాగు తదితరులు ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్,అనుచరులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్‌డిమాండ్

తిమ్మాపూర్ ,ప్రభాత వార్త:



మండలంలోని ఎల్‌యం డి కాలనీలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎలక్ట్రానిక్ వస్తువులను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అనుచరులు దొంగతనానికి పాల్పడి 16 గాలి పంకలను,మూడు గీజర్లను,ఏసీలను,మిగతా ఫర్నీచర్‌ను దొంగతనం చేయడం జరిగిందని,ఈ విషయం స్థానికుల ద్వారా తెలుసుకొని ప్రభుత్వ అధికారులకు తెలియజేయడం జరిగిందని వెంటనే స్పందించిన అధికారులు జరిగిన దొంగతనంపై విచారణ చేసి గాలిపంకలను,ఏసీలను,గీజర్లను స్వాధీనం చేసుకున్నారని,మిగతా ఫర్నీచర్ కు సంబందించి ఎలాంటి ఆధారాలు చూపించడం లేదని ప్రభుత్వ ఆస్తులను దొంగతనం చేసిన మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పై చట్టరిత్యాచర్యలు తీసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోలు రమేష్,పోలు రాము,మామిడి అనిల్ కుమార్, గూడ కమలాకర్ తదితరులుపాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన రుద్రంగి రైతులు

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని కాంగ్రెస్ నాయకులు, రైతులు పెద్ద ఎత్తున శుక్రవారం వేములవాడ నియోజకవర్గ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను వేములవాడలోని తన నివాసంలో కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీసీసీ కార్యదర్శి చెలుకల తిరుపతి మాట్లాడుతూ నూతన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను కలిసి మండలంలోని రైతుల సమస్యల గురించి చర్చించడం జరిగిందన్నారు. మండలంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఆధార్ చూపించి బస్సు సర్వీస్‌లు ఉపయోగించుకోవాలి

కోరుట్ల, ప్రభాతవార్త



నేటి మధ్యాహ్నం 2గంటల నుండి తెలంగాణ రాష్ట్రం మొత్తంలో మహిళలకు ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు బస్సులో ఆధార్, ఓటర్ కార్డులు చూపించి ఉచితంగా ప్రయాణించవచ్చని డిపో మేనేజర్ విజయ మాధురి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలలో భాగంగా నేడు మహాలక్ష్మీ పథకం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మధ్యాహ్నం 1.30లకు ప్రారంభిస్తారన్నారు. ఇట్టి అవకాశాన్ని కోరుట్ల, పరిసర ప్రాంత మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా సునీల్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 69వ జాతీయ మహాసభలు ఢిల్లీలో నిర్వహించి, తెలంగాణ రాష్ట్ర కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ మేరకు కోరుట్ల పట్టణానికి చెందిన మాడవేణి సునీల్‌ను తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియామకం చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు జానారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ దేశభక్తి వైపు జాతీయత భావం వైపు నడిపిస్తానని, విద్యారంగ సమస్యలపై పరిష్కారం దిశగా ఉద్యమిస్తానన్నారు.

## ఎమ్మెల్యేను కలిసి యూత్ నాయకులు



కథలాపూర్, ప్రభాతవార్త

వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను మండల కేంద్రానికి చెందిన పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు కలిసి సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేగా గెలువాలని విస్తృతంగా ప్రచారాలు నిర్వహించామని, ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేగా గెలువడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కాశపత్రి వంశీ, కార్యదర్శి రాధారపు తేజ, కాశవాత్రి శశి, నల్లూరి నితీష్, హయతి తదితరులు

# తెలంగాణలో మహిళలు ఎక్కడి నుండి ఎక్కడికైనా ప్రయాణించవచ్చు

-నేటి నుండే ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం

-మహబూబాబాద్ డిపో మేనేజర్ ఎం.శివప్రసాద్






మహబూబాబాద్‌నెహ్రూసెంటర్, డిసెంబర్8, (ప్రభాతవార్త)

నూతన రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు మహబూబాబాద్ డిపో మేనేజర్ ఎం.శివప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ నేడు మధ్యాహ్నం 2గంటలకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని దీనికి జిల్లా కలెక్టర్ శశాంక, ఆర్డీవో అలివేలు ముఖ్య అతిథిలుగా హాజరవుతారని తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో ఉన్న మహిళలు వయస్సుతో సంబంధం లేకుండా టిఎస్ఆర్టీసీ పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటి బస్సులలో కిలోమీటర్లతో సంబంధం లేకుండా ఉచితంగా ప్రయాణించ వచ్చాన్నారు. వారి గుర్తింపు కొరకు ఆధార్‌కార్డు వెంట తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# పాఠశాలకు ప్రింటర్ బహూకరణ

మహబూబాబాద్‌రూరల్, డిసెంబర్8, (ప్రభాత వార్త)

మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి జిల్లాపరిషత్ పాఠశాలకు గణిత ఉపాధ్యాయుడు రామసహాయం శ్రీధర్‌రెడ్డి చొరవతో పాఠశాల పూర్వ విద్యార్థి అమెరికాలో ఉద్యోగం చేస్తున్న సాబాది రమణారెడ్డి తన తల్లిదండ్రులు సాబాది వెంకన్న-మంజుల చేతుల మీదుగా రూ.25వేల విలువైన ప్రింటర్‌ను శుక్రవారం బహూకరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎస్.రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల కొరకు సహకారం అందించడంలో దాతలు ముందుకు రావాలన్నారు. విద్యాకమిటీ చైర్మన్ పోతుగంటి చిరంజీవి మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో, పాఠశాల అభివృద్ధిలో దాతల పాత్ర ఎంతో విలువైందని దాతల నుండి వనరులు సమకూర్చడానికి పూర్వ విద్యార్థుల్ని ఏకం చేసి పాఠశాల అభివృద్ధిలో తోడ్పాటు అందిస్తున్న పాఠశాల గణిత



ఉపాధ్యాయులు, స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటి అధ్యక్షులు రామసహాయం శ్రీధర్‌రెడ్డిని అభినందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వారి తల్లిదండ్రులను శాలువాతో సత్కరించి మెమోంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.ఉప్పలయ్య, కాసం శ్రీనివాసరావు, వి.తిరుపతి, డి.శిబారాణి, ఏ.సతీష్‌కుమార్, ఓ.యూన్సీ, ఈ.వెంకటేశ్వర్లు, టి.వనజశ్రీధర్, ఏ.కవిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఆవులుగేదలు రోడ్లపై సంచరిస్తే కఠిన చర్యలు



మరిపెడ, డిసెంబర్8, ప్రభాతవార్త

ఆవులు, గేదలు రోడ్లపై విచ్చలవిడిగా సంచరిస్తే వాటి యజమానులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ ఏ.రాజు తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఆవులు, గేదెలు రాత్రి పగలు అనే తేడా లేకుండా రోడ్లపై సంచరించడంతో వాహనదారులు అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. వాహనాలు పశువులను ఢీకొట్టిన సంఘటనలో పశువులతోపాటు వాహనదారులు గాయాలు పాలు కావడంతోపాటు మృతిచెందిన సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. పశువుల యజమానులు పశువులను ఇంటి వద్దనే నియంత్రించుకోవాలన్నారు. లేనియెడల అట్టి పశువులను గోషాలకు తరలిస్తామని హెచ్చరించారు. ఆయన వెంట మున్సిపల్ మేనేజర్ మురళీకృష్ణ, సిబ్బంది హస్సర్, ఏకలవ్య, నారాయణ, పాష తదితరులు ఉన్నారు.

## తొలిమెట్టును సమర్ధవంతంగా నిర్వహించాలి

కేసముద్రంరూరల్, డిసెంబర్ 8, ప్రభాతవార్త

పాఠశాలల్లో తొలిమెట్టు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని తాళ్లపూసపల్లి స్కూల్ కాంప్లెక్స్ హెచ్.ఎం కోట కనకయ్య కోరారు. శుక్రవారం కాంప్లెక్స్ పరిధిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని, చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థులందరు ప్రతి రోజు క్రమంతప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్కూల్‌కాంప్లెక్స్ కార్యదర్శి గోపాల శ్రీధర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దినప్పుడే తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ సమావేశంలో సీఆర్‌పి నేరెళ్ల పద్మతో పాటు కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ఘనంగా అయ్యప్పరెడ్డి జన్మదిన వేడుకలు



మహబూబాబాద్, డిసెంబర్8, ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా యూత్ అధ్యక్షుడు కంకర అయ్యప్పరెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం స్థానిక డిసిసి పార్టీ కార్యాలయంలో అభిమానులు, నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అయ్యప్పరెడ్డి 32వ జన్మదినోత్సవం సందర్భంగా నూరనేని రాము ఆధ్వర్యంలో ఈ సంబరాలు జరిగాయి. ఆయురారోగ్యాలతో ఉంటూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, ఉన్నత శిఖరాలను అదిరోహించాలని వారు ఆకాంక్షించారు. అనంతరం మిఠాయిలు తినిపించుకున్నారు. పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పుప్పాల కమలేందర్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేష్‌నాయక్, జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ భాస్కర్, వంశీ, దిలీప్, మల్లేష్, కాంగ్రెస్ యూత్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 12న దివ్యాంగులకు క్రీడాపోటీలు

మహబూబాబాద్, డిసెంబర్8, ప్రభాతవార్త

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 12న స్థానిక ఎన్.టి.ఆర్ స్టేడియంలో దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి ఆర్.వరలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 10-16సంవత్సరాల వయస్సు గలవారికి, సీనియర్ విభాగంలో 17-35సంవత్సరాల వారికి రన్నింగ్, షాట్‌పుట్, చెస్, జావిలింగ్ పోటీలు బాలబాలికలకు విడివిడిగా నిర్వహించడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు 9642174243నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## 11న కురవి ఆలయంలో లక్ష బిల్వార్చన

కురవి, డిసెంబర్8, ప్రభాతవార్త

కురవి మండలకేంద్రంలోని భద్రకాళిసమేతవీరభద్రస్వామి ఆలయంలో ప్రతి కార్తీకమాసం చివరివారంలో నిర్వహించే లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ ఈవో సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 11న హైదరాబాద్ వాస్తు శాస్త్రీ పొందాల సందీప్ దంపతుల ఆధ్వర్యంలో లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఆయన వెంట ఆలయ అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్‌శర్మ, రమేష్, శ్రీనివాసులు, విజయ్, పుణ్యమూర్తి రవితేజ, అభిలాష్, ఆలయ సిబ్బంది రవి, జితేందర్, జగన్ తదితరులు ఉన్నారు.

# పేద రైతులకు అదుకునేందుకే లేగదూడెల పంపిణీ : మహేష్ అగర్వాల్

**నర్సింహులపేట, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

పేద రైతులను ఆదుకునేందుకే గోశాలద్వార రైతులకు ఉచితంగా లేగదూడెలను పంపిణీ చేస్తూ పేద రైతులకు గోశాలలు అండగా నిలుస్తున్నాయని తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ అన్నారు. మండలంలోని బాసుతండాకు చెందిన పేదరైతులు పదిమందికి ఇరువైలేగ దూడెలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశానికి వెన్నెముక రైతు రైతులను ఆదుకోవడంతోపాటు వ్యవసాయ రంగంలో రైతులకు చేయూత అందిస్తు భరోసాగా కల్పిస్తున్నామన్నారు. రైతులకు లేగదేడెలను అందచేయడంతో ప్రతిరోజు సేకరించే పశువుల పేడద్వార సహాజ ఎరువు తయారుచేసుకోవచ్చునన్నారు. పేద రైతులకు లేగదూడెలను పంపిణీ చేయడానికి తాము



ఎల్లవేళల సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోశాల సూపరిన్‌డెంట్ దుర్గం రోజా, గ్రామ సర్పంచ్ సురేష్, కార్యదర్శి మౌనిక, వార్డు సభ్యులు, గోశాల అధ్యక్షులు సూర్య వంశీ, సుధాకర్‌నాయక్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి




**తొర్రూరు, డిసెంబర్ 08, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలోని బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర మంత్రిగా నియమితులైన దుద్దిళ్ల శ్రీధర్ బాబును శుక్రవారం హైదరాబాదులో బ్రాహ్మణ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్ ఆధ్వర్యంలో బ్రాహ్మణ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బొకే అంది ంచి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. దానికి మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా వింజమూరి సుధాకర్ మాట్లాడుతూ బ్రాహ్మణ సామాజిక వర్గం నుంచి శ్రీధర్ బాబుకు కీలక మంత్రి పదవి అప్పగించడం, రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో ప్రాధాన్యత కల్పించడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు సీతారామయ్య, డాక్టర్ నగేష్, మధుసూదన్ రావు, కల్లూరి ప్రభాకర్, భాను శర్మ పాల్గొన్నారు.

# యశస్విని గెలుపుతో మోకాళ్ళపై మెట్లెక్కి మొక్కు

**పెద్దవంగర, డిసెంబర్8, ప్రభాతవార్త**

పాలకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా యశస్వినిరెడ్డి గెలిచిన సందర్భంగా మండలం లోని రామచంద్రుతండా గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ యూత్ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ పాలకుర్తి సోమేశ్వర లక్ష్మినర్సింహ స్వామి ఆలయం పైకి మోకాళ్ళపై మెట్లెక్కి మొక్కులు తీర్చుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాలకుర్తిలో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా యశస్వినిరెడ్డి గెలిస్తే మోకాళ్లపై మెట్లు ఎక్కి మొక్కు తీర్చుకుంటానని తెలిపారు. 60సంవత్సరాల తర్వాత పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఆనందదాయకమన్నారు. యశస్విని రెడ్డిని



గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రమాదకరంగా మారిన కేబుల్ కనెక్షన్ తవ్వకాల గుంతలు

***మర్రిగూడ, డిసెంబర్ 8 ప్రభాతవార్త***

కేబుల్ కనెక్షన్ కోసం మర్రిగూడ నుండి యరుగండ్లపల్లి వరకు రోడ్డు వెంబడి తీసిన గుంతలు ప్రమాదకరంగా మారాయి. గత రెండు నెలల క్రితం చేపట్టిన గుంతలను తీసి పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేపట్టకుండా గాలికొదిలేశారు. ఇటీవల కురిసిన కొద్దిపాటి వర్షాలకు పూడ్చి వేసిన తవ్వకాలు కుంగిపోయి ప్రయాణీకులు, వాహనాల రాకపోకలకు, మూగజీవాలకు ప్రమాదకరంగా మారాయంటూ సదరు రెండు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా మర్రిగూడ మండల కేంద్రంలోని చౌరస్తా నుండి బస్టాండ్ వరకు అదే విధంగా రాజీవ్‌గాంధీ విగ్రహం నుండి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ వరకు కూడా ఇలాంటి గుంతలు ప్రమాదకరంగా కోకొల్లలు గా కనిపిస్తున్నాయి. ఆర్ అండ్‌బి అధికారులు నిద్రమత్తు నుండి మేల్కొని గాలికొదిలేసిన కాంట్రాక్టం లపై సత్వర చర్యలు తీసుకుని మరమ్మత్తు పనులను పునరుద్ధ రించాలని మండల కేంద్రంలోని ప్రజలు కోరుతున్నారు.



# తొర్రూరు వార్త

## ఎస్‌జిఎఫ్ జాతీయ కరాటే పోటీలకు ఎంపికైన మంథని విద్యార్థి



**మంథని - ప్రభాతవార్త**

స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 5,6.7తేదీల్లో నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో మంథని పట్టణానికి చెందిన జపాన్ కరాటే అసోషియేషన్ షాటోకాన్ కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమి విద్యార్థులు బేర ఆదిత్య తేజ గోల్డు మెడల్ సాధించి ఎస్‌జిఎఫ్ జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపికైనట్లు ఇన్‌స్ట్రక్టర్ కో ం ద్ర నాగరాజు తెలిపారు. ఈనెల 14నుండి 19 తేదీల్లో నూ ్యఢిల్లీలో జరుగబోయే జాతీయస్థాయి కరాటేపోటీల్లో పాల్గొన బోతున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ పోటీల్లో అండర్ 14 విభాగంలో వడ్లకొండ శ్రీనిత, అండర్ 17 విభాగంలో దొంతుల సాయి దివ్య తేజస్విని సిల్వర్ మెడల్ సాదించారు. వీరికి జిల్లా కలెక్టర్ ఆర్‌వి కన్నన్, సౌత్‌జోన్ ఇంఛార్జీ రాపోలు సుదర్శన్, షాటోకాన్ కరాటే రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకల బానయ్య, జిల్లా ఎస్‌జిఎఫ్ సెక్రటరి కొమురోజు శ్రీనివాస్ అభినందించారు.

## రాష్ట మంత్రి శ్రీధర్‌బాబుకు డిసిసి అధికార ప్రతినిధి అభినందన

**మంథని - ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ఆర్థిక మంత్రి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును శు క్రవారం పెద్దపల్లి జిల్లా డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్ కలుసుకుని పుష్పగుచ్ఛం అందించి అభినందిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని నియోజక వర్గం రాబోయే ఐదు సంవత్స రాల్లో అని ్న రంగాల్లో పూర్తిస్థా యిలో అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ కూడ ఆయన అభినందించారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి యువకుడు మృతి

**ఎండపల్లి, ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని గుల్లకోట గ్రామ రెండు పడక గదులు ఇండ్ల సమీపాన గల మామిడితోట లోని బావిలో పడి ధర్మారం మండల కేంద్రానికి చెందిన అచ్యుత్ మృతి చెందాడు. కొంతమంది స్నేహితులతో కలిసి ఆనందంగా గడిపేందుకు గాను గుల్లకోటలోని మృతుడు అచ్యుత్ పెద్దమ్మ మామిడితోటకు వెళ్లి ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందినట్లు వెల్గటూర్ పోలీసులు తెలిపారు. మృతుని తల్లి తండ్రుల పిర్యాదు అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని వెల్గటూర్ పోలీసులు తెలిపారు. కాని అచ్యుత్ మృతిపై పలు అనుమానాలకు తావు కనిపిస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అచ్యుత్‌కు ఈత కూడా వస్తుందని ఈత వచ్చిన వ్యక్తి మరణించడం ఆసక్తికరంగా మారింది.

# ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు



**కేసముద్రం, డిసెంబర్ 8, ప్రభాతవార్త**
రాష్ట్రంలో నూతనంగా ప్రజాప్రభుత్వంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని కాంగ్రెస్‌పార్టీ గూడూరు బ్లాక్ అధ్యక్షుడు కత్తి స్వామి అన్నారు. కేసముద్రంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలు దిశగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తున్నదన్నారు. ప్రధానంగా ఆరు గ్యారంటీ పథకాల అమలుకు సిఎం తొలిసంతకం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షమని నిరూపించారన్నారు. ఎన్నికల్లో పార్టీ గెలుపు కొరకు కృషి చేసిన నాయకులందరికీ ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ పిసిసి సభ్యుడు దస్రునాయక్, మైనారిటీసెల్ రాష్ట్ర కన్వీనర్ యాకుబ్‌పాషా, నాయకులు పొలెపాక నాగరాజు, చందు, శ్రీనివాస్, వెంకన్న, ప్రవీణ్, సమ్మిగౌడ్, బి వెంకన్న, నర్సయ్య పాల్గొన్నారు.

# మర్రిగూడెంలో సువర్ణపాక పుల్లయ్య వర్ధంతి



**గంగారం, డిసెంబర్ 8, ప్రభాతవార్త** మండలంలోని మర్రిగూడెం గ్రామంలో గురువారం ఎంసిపిఐ నాయకుడు సువర్ణపాక పుల్లయ్య 32వ వర్ధంతిని ఎంపిపి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పుల్లయ్య స్మారకస్థూపం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పుల్లయ్య తన రాజకీయ జీవితంలో ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావు, సువర్ణపాక కాంతారావు, కాంగ్రెస్‌పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ పెనక పురుషోత్తం, సర్పంచ్ మద్దెల సాంబయ్య, సయ్యద్, ధనసరి సారయ్య, సుమర్ణపాక సమ్మారావు, గొల్లపల్లి తనీషా, చెరుకుల కాంతారావు పాల్గొన్నారు.

# ట్రస్ట్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

***నల్లగొండ అర్బన్, డిసెంబర్ 08, ప్రభాతవార్త:***
ఎన్‌వివిస్ ట్రస్ట్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ట్రస్ట్ కార్యనిర్వహణ కార్యదర్శి పి.నర్సిరెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని దేవరకొండ రోడ్డులో గల సత్యవతి హాస్పిటల్‌లో సాయుధ పోరాట యోధులు, సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు మల్లు వెంకటనరసింహారెడ్డి (ఎంవిఎన్) 19వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎంవిఎన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నల్లగొండ ఐఎంఏ సహకారంతో సత్యవతి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ప్రతి ఏటా నిర్వహించే ఉచిత మోకాలు చిప్పల శస్త్ర చికిత్సలను ఈసారి కూడా విజయవంతం పూర్తి చేశారు. ఈ సందర్భంగా సత్యవతి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంవిఎన్ ట్రస్ట్ కార్యనిర్వహణ కార్యదర్శి పి.నర్సిరెడ్డి మాట్లాడుతూ ఎంవిఎన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతినెల మూడవ ఆదివారం నర్రా రాఘవరెడ్డి ప్రజావైద్యశాల ఎంవిఎన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో షుగర్, బిపి, పక్షవాతం, ఫిట్స్ ఉన్నసుమారు 300 మందికి ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.



అంతేకాకుండా అక్టోబర్ 12వ తేది ఆర్థోపెడిక్ డే సందర్భంగా 150 మందికి ఉచితంగా మందులను పంపిణీ చేయడమే కాకుండా ఎక్స్‌రేలు స్కానింగ్‌లు కూడా ఉచితంగానే చేసినట్లు తెలిపారు. ఆమనగల్లుకు చెందిన 65 సంవత్సరాల వృద్ధురాలికి శస్త్ర చికిత్స చేశామని, రోగి మరొక రెండు మూడు రోజుల్లో మామూలుగా నడవగలుగుతుందని తెలిపారు. డాక్టర్ చైతన్య,

# నూతన భవనంలో సంఘమిత్ర బ్యాంక్

***నల్లగొండ అర్బన్, డిసెంబర్ 08, ప్రభాతవార్త:***
ఖాతాదారులకు మెరుగైన సేవలదిస్తూ సంఘమిత్ర కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ అందరిమన్ననలను పొందు చున్నదని జిల్లా కో ఆపరేటివ్ అధికారి రేపల్లే కిరణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం సంఘమిత్ర కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌ను పట్టణంలోని ప్రకాశం బజార్ మెయిన్‌రోడ్డు గల నూతన భవనంలోకి మార్చినట్లు తెలిపారు. ఆనంతరం బ్యాంక్ చైర్మన్ సంగం రామకృష్ణని డైరెక్టర్లను అభినందించారు. బ్యాంక్ చైర్మన్ సంగం రామకృష్ణ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ఖాతాదారుల సేవయే పరమావధిగా పనిచేస్తూ ప్రతి సంవత్సరం లాబాల బాటలో పయనిస్తుందని తెలిపారు. ఖాతా దారులకు ఎలాంటి అసౌకర్యం కలుగ కుండా మా మెరుగైన సేవలను అందిస్తూ నూతన భవనం లో అత్యాధునిక సౌకర్యా లతో ఏర్పాటు చేసినట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ రిజిస్ట్రార్లు శివకుమార్, విజయకుమార్, బ్యాంక్ వైస్ చైర్మన్ పల్నాటి శైలజి, డైరక్టర్లు పి.చక్రపాణి, పి.చండికేశ్వర్, జి. వెంకటేశ్వర్లు, ఏ.లక్ష్మయ్య, వై.శ్రీనివాసరావు, మహ్మద్ షరీఫ్, బ్యాంక్ సీఈఓ యండి నజీరొద్దిన్, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడి జన్మదిన వేడుక



**గూడూరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త**
మానుకోట జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కంకర అయ్యప్పరెడ్డి జన్మదినవేడుకను యూత్ కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం గూడూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు బొల్లికొండ మధు, జిల్లా ఉపాధ్యక్షుడు చంటి స్వామి, ప్రధాన కార్యదర్శి నరేష్‌రెడ్డి, వాంకుడోతు కొమ్మాలు, కంకటి ముక్తేశ్వర్‌గౌడ్, అర్రెం వీరస్వామి, హెచ్చు శివ, కిషన్, సురేష్, రాజు, అంకూస్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యనారాయణస్వామి వ్రతాలు



***నడిగూడెం, డిసెంబర్ 8 ప్రభాతవార్త***
స్థానిక శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో కార్తీక మాసంలో భాగంగా శుక్రవారం ఏకాదశిని పురస్కరించుకుని సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారికి పాలు, పండ్లు నైవేద్యంగా సమర్పించారు. పట్టు వస్త్రాలను కూడా సమర్పించారు. కార్తీక మాసంలో ఏకాదశి రోజు సత్యనారాయణ స్వామి వ్రతాలు చేసుకుంటే పుణ్య ఫలితాలు కలుగుతాయని, కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. ఈ క్రమంలోనే వ్రతాలను అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఏకాదశి వేడుకలు కూడా ఘనంగా నిర్వహించారు. భక్తులు ఉపవాస దీక్షలను ఆచరించారు. సిరిపురం, వేణుగోపాలపురం, రత్నవరం తదితర గ్రామాల్లోని శ్రీ కోదండరామస్వామి ఆలయాల్లో ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

# ఎన్నికల నిర్వహణను విజయవంతంగా నిర్వహించడం సంతోషకరం

## -కలెక్టర్ సిక్తా పట్నాయక్

ప్రభాతవార్త-సుబేదారి:

హనుమకొండ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలను అన్ని శాఖల సమన్వ యంతో విజయవంతంగా నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. హనుమకొండ అంబేద్కర్ భవన్‌లో ఇటీవల నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర శాసనసభ సాధారణ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంపై ఎలక్షన్ సక్సెస్ మీట్‌ను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ శాసనసభ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించ డంలో అధికారులు, సిబ్బంది ఎంతో




కష్టపడి పని చేశారని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో మున్ముందు రానున్న ఎన్నికలను కూడా విజయవంతం చేసేందుకు సమన్వ యంతో అధికారులు సిబ్బంది పని చేయాలని కోరారు. ఎన్నికల విధులలో పాల్గొన్న ప్రతి అధికారి వారికి అప్పగించిన బాధ్యతలను విజయ వంతంగా నిర్వర్తించారని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లాలోని రెండు నియోజక వర్గాలైన పరకాల, వరంగల్ పశ్చిమలో శాసనసభ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో రిటర్నింగ్ అధికారులు శ్రీనివాస్, రమేష్‌లు ఎంతో కృషి చేశారని, వారికి ఈ సందర్భంగా అభినందనలు అని కలెక్టర్ తెలిపారు. రాబోయే ఎన్నికలను ఇదేవిధంగా సమిష్టిగా కృషి చేసి విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి ఎంఏ భారీ, రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్, రమేష్, డిఆర్డిఓ, పిడి శ్రీనివాస్, హన్మకొండ ఏసిపి కిరణ్ కుమార్, డీఈవో అబ్దుల్ హై, స్వీప్ నోడల్ అధికారి హరిప్రసాద్,, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా..!

## -పదేళ్ల పాలనలో అనేక అభివృద్ధి పనులు చేశా
## -నిస్వార్థంగా, నిజాయితీగా, నిబద్ధతతో పనిచేశా
## -మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

బిఆర్ఎస్ పార్టీ కోసం తనకు వెన్నుదన్నుగా నిలిచిన ప్రతి ఒక్క పార్టీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని పదేళ్ల పాలనలో అనేక అభివృద్ధి పనులు చేశానని వివిధ విభాగాల నుంచి కొన్ని వేల కోట్లు తీసుకొచ్చి, హనుమకొండను ఆదర్శంగా తీర్చిదిద్దా ప్రజలిచ్చిన తీర్పును గౌరవిస్తూ, గెలిచిన వారందరికీ బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం పార్టీ కార్యాల యంలో దాస్యం వినయ్‌భాస్కర్ మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2005లో బోయినపల్లి వినోద్‌కుమార్ ప్రోద్భలంతో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. నాటి నుండి నేటి వరకు టిఆర్ఎస్ నుండి బిఆర్ఎస్ వరకు ఏ పని అప్పచెప్పినా బాధ్యతాయుతంగా చేశానని అన్నారు. కార్పొరేటర్‌గా పోటీ చేయమని ఆదేశిస్తు 37వ డివిజన్ నుండి కార్పొరేటర్‌గా గెలిచానని, తదుపరి నగర అధ్యక్షుడిగా పనిచేశానని నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడానని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఏకైక ఎమ్మెల్యేగా గెలుపొందానని అన్నారు. తెలంగాణను సాధించడమే ధ్యేయంగా అహర్నిసలు కృషి చేశానని, రాస్తారోకోలు, ధర్నాలు అనేక నిరసన కార్యక్రమాలు చేయడం జరగిందన్నారు. అంతేకకుండా ఉద్యమ సమయంలో పనిచేసిన ఉద్యమకారులకు ఆర్థికంగా సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. స్వరాష్ట్రం కోసం రాజీనామా చేసి గెలుపొందానన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2014, 2018లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వస్తే అనేక పెండింగ్‌లో ఉన్నటువంటి పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఉన్నత పదవులు ఇచ్చినప్పటికి ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేశానని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారపక్షంలో ఉన్నప్పుడు నాయకులను గౌరవిస్తూ పనులు చేయించడం జరిగిందన్నారు. గుడిసె



వాసుల కోసం వామపక్షాలతో కలిసి పోరాడానని తెలిపారు. వారిని పిలిచి గౌరవించి, సన్మానించడం జరిగిందని కూడా అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఉన్నవారికీ అనేక సంక్షేమ ఫలాలు దళితబంధు, బీసీబంధు, మైనార్టీ బందు ఇవే కాకుండా అనేక మంది లబ్ధిదారులకు చేయూనిచ్చే విధంగా సంక్షేమ పథకాలను అందించానని తెలిపారు. నగరాభివృద్ధి చేయడమే ధ్యేంగా పెట్టుకొని నిస్వార్దంగా నిజాయితీగా నిబ్బద్ధతతో పనిచేశానన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఎన్నికైన రేవంత్ రెడ్డి, మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన కొండా సురేఖ, సీతక్కలను, పశ్చిమ నియోజకవర్గంలో గెలిచిన నాయిని రాజేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేగా గెలిచిన వారందరికి శుభాకాంక్షలు తెలిపారు. పదేళ్ల భయంలో వివిధ విభాగాల నుండి అనేక నిధులను తీసుకురావడం జరిగిందన్నారు. మున్సిపల్, టూరిజం, ఆర్అండ్‌బి, బీసీ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్, రెవిన్యూ ఇలా చాలా రకాలుగా కొన్ని వేల కోట్లు తీసుకొచ్చి అభివృద్ధి చేశానని అన్నారు. గతంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయనటువంటి అభివృద్ధిని వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో చేశానని ఇటీవల జరిగిన ఎన్నికల్లో నా గెలుపు కోసం కృషి చేసినటువంటి కార్యకర్తలకు బూత్‌కేప్టెన్లకు, హౌస్ కేప్టెన్లకు, డివిజన్ అధ్యక్షులు, ఇన్ఛార్జిలకు, కార్పొరేటర్లకు, ముఖ్యనాయకులకు, ప్రతి ఒక్కరికి ధన్యవాదలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, నాగుర్ల వెంకటేశ్వర్లు, సుందర్ రాజుయాదవ్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్ధన్‌గౌడ్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బొకేలు వద్దు.. పెన్నులు పుస్తకాలే ముద్దు..

మొదటి పేజి తరువాయి :

తెలంగాణ రాష్ట్ర మంత్రి, ములుగు ఎమ్మెల్యే ధనసరి అనసూర్య (సీతక్క)ను కలవడానికి వచ్చే కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తనను కలవడానికి వచ్చేటప్పుడు పూలబొకేలు, శాలువాలు తీసుకు రావద్దని, పెన్నులు, పుస్తకాలు మాత్రమే తీసుకురావాలని ఆమె తన అభిమానులను, శ్రేయోభి లాషులను కోరారు. తన కోసం వచ్చేవారు ఎటువంటి ఇబ్బందులకు గురి కావద్దని, తానే గ్రామస్థాయి నుండి కలుసుకుంటానని, ప్రత్యేకించి నన్ను కలవడానికి సమయం కేటాయించవద్దని, తమ అమూల్యమైన పనులను వదులు కోవద్దని ఆమె కోరారు. నా గెలుపుకు సహకరించిన ప్రతి వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తామని తెలిపారు.



# రాష్ట్ర మంత్రి సీతక్కకు శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ నాయకులు

ఏటూర్‌నాగారం, డిసెంబర్ 8, ప్రభాతవార్త:



హైదరాబాదులోని ఎల్బీనగర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన "ప్రజా ప్రభుత్వం ప్రమాణ స్వీకారం" సభలో నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డికి అదే విధంగా గిరిజన సంక్షేమశాఖ నూతన మంత్రి వర్యులుగా, ములుగు ఎమ్మెల్యే దనసరి అన సూయ (సీతక్క) శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఏటూర్‌నాగారం మండల కాంగ్రెస్ నాయకులు వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, టౌన్ అధ్యక్షులు ఎండి సులేమాన్, టౌన్ యూత్ అధ్యక్షులు బండారి లక్కీ, వార్డు మెంబర్ రంజిత్, పోలబోయిన గోపాల్, యువజన నాయకులు సర్వ సాయి, ఖయ్యూమ్, చామర్తి కిషోర్ తదితరులున్నారు.

# ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలందరు వినియోగించుకోండి

మొదటి పేజి తరువాయి :

## - శ్రీలత రీజియన్ మేనేజర్



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణాన్ని రేపటి నుండి రాష్ట్రంలోని మహిళలందరు ఎక్కిడి నుంచి ఎక్కడికైనా తెలంగాణ స్టేట్ వరకు వెళ్లవచ్చని ఈ ప్రయాణం ఆర్డినరీ సిటీ సబర్బాన్ ఎక్స్‌ప్రెస్ బస్సుల వరకు ఎక్కవచ్చని రీజనల్ మేనేజర్ జే. శ్రీలత తెలియజేశారు. మహిళల కోసం ప్రత్యేకంగా 750 బస్సులను ఏర్పాటు చేసినట్లు రీజనల్ మేనేజర్ తెలియజేశారు. అలాగే మహిళలందరు బస్సు ఎక్కినప్పుడు తమ యొక్క ఆధార్ కార్డు బస్సులో కండక్టర్‌రికి చూపించాలని ఆధార్‌కార్డు తెలంగాణ రాష్ట్ర పరిధిలో ఉండాలని తెలియజేశారు. విధివిధానాలు త్వరలో రానున్నావని అప్పటి వరకు సిటి ఆర్డినరీ ఎక్స్‌ప్రెస్ బస్సుల వరకు ప్రయాణించవచ్చని తెలియజేశారు. ఈ పథకం నేటి మధ్యాహ్నం రెండు గంటల నుండి తెలంగాణ వ్యాప్తంగా ప్రారంభమవుతుందని ఈ పథకంలో మహిళలతో పాటు ట్రాన్స్ జెండర్స్ కూడా ఉచితంగా ప్రయాణించ వచ్చున్నారు.

# రాష్ట్రస్థాయి అవార్డులకై ధరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్, డిసెంబర్8, ప్రభాతవార్త

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రాష్ట్రీయ దివ్యాంగుల సాధికారత రాష్ట్రస్థాయి అవార్డుల కొరకు దివ్యాంగులైన వారు ఉత్తమ ఉద్యోగి, ఉత్తమ స్వయం ఉద్యోగి, ఉత్తమ సామాజిక కార్యకర్త, ఉత్తమ క్రీడాకారుడు, ఉత్తమ సంస్థ, ఉత్తమ యజమాని, ఉత్తమశాఖ, ఉత్తమ దివ్యాంగ సాంస్కృతిక కార్యక్రమ విభాగాల్లో అవార్డుల కొరకు పురుషులు, స్త్రీలకు వేరువేరుగా ఉంటాయన్నారు. అర్హులైన దివ్యాంగులు ఈ నెల 10లోగా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.డబ్ల్యూడిఎస్‌సి.తెలంగాణ.గౌ.ఇన్ వెబ్‌సైట్‌లో ధరకాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమశాఖ అధికారి వరలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు 9177260816నెంబర్‌ను సంప్రదించాలని పెర్కొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

పాలకుర్తి, డిసెంబరు 8 ప్రభాతవార్త :



పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, తెలంగాణ ప్రభుత్వ ఏర్పాట్లలో భాగంగా ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్‌రెడ్డికి పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈసంద ర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రు లుగా ప్రమాణ స్వీకారం చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ములుగు ఎమ్మెల్యే సీతక్క, కొండాసురేఖలకు అభినంద నలతో పాటు శుభాకాంక్షలు తెలియచేశారు.

# సీతక్కకు అభినందనలు వెల్లువ

ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త:



ములుగు నియోజకవర్గ ఆడబిడ్డ నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలుపొంది అందరి ఆశీస్సులు మన్ననలు పొంది గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన దనసరి అనసూర్య సీతక్కకు అభినందనలు వెలువెత్తుతున్నాయి. ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి మనోజ్ కుమార్ శుక్రవారం కుటుంబ సమేతంగా సీతక్కని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శాలువాతో సన్మానించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఇంకా మీరు మరెన్నో ఉన్నతమైన పదవులు చేపట్టాలని కోరారు. ములుగు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.